


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 30 అక్టోబర్ 2025 పేజీలు 9


# పోలీసుల సేవలను గుర్తు చేసుకోవాలి

- నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెండ్
- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు




ఎల్బీనగర్ , మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని, మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అన్నారు. బుధవారం సరూర్ నగర్ స్టేడియంలో రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా 2000 మందితో (విద్యార్థులు, కాలనీ వాసులు, తదితరులు) ప్రోగ్రాం నిర్వహించారు. దానికి సుద్దాల అశోక్ తేజ, సుధీర్ సంద్ర, డా, కవిత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల్లో, ప్రజల్లో చైతన్యం నింపారు. అనంతరం సిపి సుధీర్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు సేవలందించి అమరులైన పోలీసుల సేవలను గుర్తు చేసుకునేందుకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో రాచకొండ పోలుసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రాచకొండ కమిషనరేట్ లో ప్రతి ఒక్క నిమిషానికి రెండు డయాల్ 100 ఫోన్ కాల్స్ అటెంప్ట్ చేస్తున్నామని, పోలీసులు అన్ని రకాల సేవలను ఏక కాలంలో పనిచేసి ప్రజలకు ఆరు విభాగాలుగా ఏర్పడి విజుబుల్ పోలిసింగ్ లో భాగంగా సేవలు అందిస్తు, ప్రజలకు ప్రత్యేక భద్రత కల్పిస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పిల్లలకు దూరంగా ఉండే సీనియర్ సిటిజెన్స్ కి వారి ఇంటింటికి వెళ్లి సహాయసహకారం అందిస్తున్నామని అన్నారు. ఆపరేషన్ స్మైలీతో ప్రజలకు దగ్గర కావడం.. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మా లక్ష్యమని, దేశంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా బాల కార్మికులను గుర్తించి వారికి బంగారు భవిష్యత్తు అందించామని గుర్తు చేశారు. ప్రజల కోసం విధులు నిర్వహించే పోలీసులకు ప్రజలు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజం కోసం ప్రజలు కూడా యూనిఫామ్ లేని పోలీసులేనన్నారు.ప్రజలకు సేవలంధించే క్రమంలో పోలీసులు ప్రాణాలు కోల్పోతున్న సంగతి అందరికీ తెలిసిందేనని

దేశంలో ఎన్.బి.డబ్ల్యు ఫ్రీ కమిషనరేట్ గా రాచకొండ కమిషనరేట్ నిలిచింది : సిపి సుధీర్ బాబు ప్రజలకు సేవలంధించే పోలీసుల సేవలను ప్రజలు గుర్తించాలి, ప్రజలకు అందించే సేవలను తెలిపేందుకు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నామని, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ తో పాటు చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వాళ్ళను శిక్షించడంలో రాచకొండ పోలీసులు ఎపుడైనా ముందుంటుందని గుర్తు చేశారు. అనంతరం సుద్దాల అశోక్ తేజ్ మాట్లాడుతూ.. పోలీసులతో గానీ, ప్రతి ఒక్కరితో

మిగతా 2లో

# భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ

- అధికారులతో ఎండీ టెలీ కాన్ఫరెన్స్
- క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ




హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరంలో కురుస్తున్న భారీ వర్షాలవల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఈఆర్టీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆయన సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో.. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ లు (ఈఆర్టీ), ఎస్పీటి వాహనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తరచూ సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్హోళ్లు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలపైన ఈ బృందాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమయంలో కలుషిత నీరు సరఫరా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తాగునీటిలో తగిన మోతాదులో క్లోరిన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి సరఫరాపై అధికారులు

మిగతా 2లో

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజల ందరూ అప్రమత్తంగా ఉండాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.ప్రజలకు ఇబ్బం దులు రాకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు. వర్షాలకు రోడ్లపై ఎక్కడ నీరు నిలువకుండా తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మీద నుంచి కాల్వల్లోకి వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని విభాగాల అధికారులు ప్రజలకు అందుబా టులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు.సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని తమకు కేటాయించిన కాలనీల్లో పర్యటించి ప్రమాదకార మ్యాన్ హోల్స్,నాలాలకు సేఫ్టీ జాలీలు,అనధికార సెల్లార్ గుంతలు,శిథిల భవనాలు,లోతట్టు ప్రాంతాలు మొదలైనవి గుర్తించి ఎప్పటికప్పుడు అధికారులకు సమాచారం ఇచ్చి గుర్తించిన వాటిలో పనులు వెంటనే జరిగేలా చూడాలని సూచించారు.

# నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

## పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకల నేపథ్యంలో ఐక్యత పాదయాత్రను చేపట్టనున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవ వేడుకల నేపథ్యంలో జిల్లాలోని ఐక్యత పాదయాత్ర నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సమన్వయ సహకారంతో కేంద్ర యువజన వ్యవహారాలు,క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. యువత భాగస్వామ్యం, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచేవిధంగా తగిన

మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, శేర్లింగంపల్లి శాసనసభ్యులు గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి సమక్షంలో బుధవారం కూకట్పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ 114 డివిజన మాజీ అధ్యక్షులు మందలపు సాయి బాబు చౌదరి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకుపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి, అదేవిధంగా కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళున్నారని అన్నారు. కెపిహెచ్బి కాలనీ 114 డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందన్నారు. సాయిబాబు చౌదరితోపాటు గాదెల అనిల్ కుమార్, వాసు రెడ్డి సుధీర్, దొప్పలపూడి రత్నాకర్, చిలుకూరి గోవిందరాజు, వాసిరెడ్డి ప్రదీప్, మన్నే సుబ్రహ్మణ్యం, కాజా నవీన్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రారంభమైన ప్రవచనం సప్తాహం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃకార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం - వనస్థలిపురం భక్త సమాజం వారి సంయుక్త ఆధ్వ్యంలో ఏడు రోజుల పాటు నిర్వహించనున్న ప్రవచన సప్తాహ కార్యక్రమం బుధవారం సాయంత్రం సుగ్గున శ్రీ రాములు శ్రీ కాళహస్తీశ్వర మహాత్యంతో ప్రారంభించారు. కార్యక్రమానికి ముందుగా భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్.వి.ఆర్.కె మూర్తి మాట్లాడుతూ వనస్థలిపురంలో తమకు సహకరించి పర్వదినాల్లో ప్రవచన సప్తాహాన్ని నిర్వహించడానికి అవకావం కల్పిండం సంతోషదాయకమన్నారు. కార్తీక మాసంలోతమను మరింత ఉత్సాహంతో ప్రోత్సహిస్తున్నారని అందులో భాగంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ కార్యవర్గ సభ్యులు ఇచ్చిన సహకారంతో ఏడు రోజులు ప్రముఖ ప్రవచన కర్తలచే కార్యక్రమాలను నిర్వహిస్తామని, అందులో భాగంగా ఆఖరి రోజు ఆద్యాత్మిక వేత్త ప్రవచన కర్త డాక్టర్ అనంతలక్ష్మి వంటి ప్రముఖులను ఆహ్వానిస్తామని తెలిపారు. ప్రవచన సప్తాహ కార్యక్రమాలకు భక్తులు, కాలనీల వాసులు విశేషంగా విచ్చేసి



దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు, కాలనీ వాసులు, సహకరించిన సుగ్గున శ్రీరాములుకు ఈ సందర్భంగా సిహెచ్.వి.ఆర్.కె మూర్తి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## చారిత్రాత్మకమైన పురాతన ఆధ్యాత్మిక కట్టడాలను పరిరక్షించాలి

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃచారిత్రాత్మకమైన పురాతన ఆద్యాత్మిక కట్టడాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే పురాతనమైన చారిత్రాత్మకమైన కట్టడాలకు మరమ్మతులు నిర్వహించడం లేదా అదే స్థలంలో వాటిని అధునాతనంగా పునరుద్దరించడం లాంటి చర్యలను పాలకవర్గాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లాలోని కందిమల్లయ్య పల్లెలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి నివాసం ఇటీవల కురిసిన వర్షాలతో కూలి పోవడం పట్ల భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఈ విషయంలో దేవాదాయ దర్మదాయ శాఖ నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. 4 వందల ఏళ్ల చరిత్ర కల్గిన చారిత్రాత్మకమైన, ఆధ్యాత్మికతకు నిలయంగా ఉన్న నివాసాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను దేవాదాయ ధర్మాదాయ శాఖ విస్మరించిందన్నారు. పురాతనమైన చరిత్రాత్మక కట్టడాల పరిరక్షణలో భాగంగా ఈ నివాసాన్ని అధునాతనంగా గత వైభవం లాగానే నిర్మించాలని ఈ సందర్భంగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, వర్కింగ్ ప్రసిడెంట్ గంగాదర్చారి, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి ఆవాంచమురళి, మహిళా గౌరవాధ్యక్షురాలు సావిత్రి పట్నాల, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, గంగాభవాని, రాష్ట్ర కార్యదర్శి బోనాల ఇంద్ర, సలహాదారులు కనపర్తి లక్ష్మణ్చారి, ముఖ్య సలహదారులు, ఉపాధ్యక్షులు పెద్దోజు వరలక్ష్మి నరహరిచారి, కార్యవర్గ సభ్యులు సుంకోజు బిక్షంచారి లు ఒక ప్రకటనలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు.



## వెస్ట్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం





కొండాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో వెస్ట్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా డా.ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బిల్డర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,రేరా నిబంధనలు పాటించి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.బిల్డింగ్ రంగంలో రేరా నిబంధనలు, బిల్డర్ల సమస్యలపై చర్చించారు.ఈ సమావేశంలో వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ ప్రేమ్ కుమార్,అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ,గౌరవ అతిధి వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ కె.వి.ప్రసాద్ రావు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

**మొదటి పేజి తరువాయి :** ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు ఆమె చెప్పారు. త్వరలో ఐక్యత పాదయాత్రల కార్యక్రమంలో జిల్లాకు చెందిన యువత ఏక్కువగా పాల్గొనేలా చూడాలనిసంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.,ఎన్.సి.సి. శాఖలు,స్వచ్ఛంధ సంస్థలు విరివిగా పాల్గొనాలని,జాతీయ సమైక్యతను ప్రొత్సహించడానికి కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అక్టోబరు,10వ తేదినుంచి నవంబరు,2వ తేదివరకు జాతీయ స్థాయిలో వ్యాస రచన,లఘు చిత్రాల పోటీలు,క్విజ్ పోటీలు మై భారత్ డాట్ గౌ డాట్ ఇన్ వెబ్సైట్ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ మొదటి వారం లేదా రెండో వారంలలో బహుమతుల ప్రధానం కార్యక్రమం ఉంటుందని,యువత ఏక్కువ సంఖ్యలో పాల్గొనాలని,ఈ పోటీల్లో పాల్గనే అభ్యర్థులు 15 సంవత్సరాలనుంచి 29వ సంవత్సరాలలోపువారు పాల్గొనాలని ఆమె తెలిపారు. ప్రారంభంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఐక్యత పాదయాత్ర వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి కుష్బూ గుప్తా, జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్,యూత్ ఆఫీసర్ సైదా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలను గుర్తు చేసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**మనం కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు.ఫ్రెండ్లీ పోలిసింగ్ ఉన్నట్లు మనం కూడా ప్రెండ్లీ సిటిజెన్ లాగా ఉండాలని, దేశం కోసం, మనం ఎంత ప్రశాంతంగా ఉంటున్నామో దానికి కారణం పోలీసులేనని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అనంతరం కొన్ని పాటల రూపంలో ప్రజలు ఎలా ఉండాలో తెలిపారు.సుధీర్ సంద్ర మాట్లాడుతూ.. సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరం ఉండాలో, సమాజంలో ఎలా మెదలాలో సూచించారు. పోలీసులు పడుతున్న కష్టాలని కళ్ళకి కట్టినట్లు చూపించి పోలీసుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, డ్రగ్స్, గంజాయి, ర్యాగింగ్ తదితర వాటిపట్ల అవగాహన కల్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చూసి వివరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా , ఎల్బీనగర్ డీసీపీ అనురాధ, యాదాద్రి భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ , డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ఎస్బి డీసీపీ జి నరసింహ రెడ్డి, డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్, డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు, సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షంతో అధికారులను అప్రమత్తం చేసిన జలమండలి ఎండీ

**మొదటి పేజి తరువాయి :**మరింత అప్రమత్తంగా ఉండాలని.. ఈ ప్రాంతాల్లో కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు 24 గంటలు క్షేత్ర స్థాయిలో సిబ్బందితో పర్యవేక్షించుకోవాలని సూచించారు.జీహెచ్ఎంసీ, హైడ్రా, పోలీస్ శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్హోల్ మూతలను తెరవకూడదని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జలమండలి కస్టమేర్ కేర్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు.క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఈడీ: భారీ వర్షాల నేపథ్యంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్ సైతం నగరంలోని ఓ అండ్ ఏం డివిజన్.6 పరిధిలోని ఎస్.ఆర్.నగర్, వెంకటగిరి, యూసుఫ్గూడ ప్రాంతాలలో సీజీఎం జీఎంలతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా అయన స్థానికంగా లో -ప్రెషన్ ఫిర్యాదులపై చర్చించి, త్వరగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే మాన్ హెూళ్ళ పూడికతీతలో ఉపయోగిస్తున్న ఎయిర్టెక్ మెషిన్ కార్యకలాపాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏఎంఎస్ భాగంగా చేపట్టే పనుల ప్రగతిని సమీక్షించి, కలుషత నీటి, సీవరేజ్ ఓవర్ఫ్లోలు తదితర పెండింగ్ ఎంసిసీ ఫిర్యాదుల పురోగతిని ఆరాతీశారు.

### వెంగళరావునగర్లో వనస్థలిపురం బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం



వనస్థలిపురం,మేజర్న్యూస్ః జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల నేపద్యంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, దక్షణ మధ్య రైలే బోర్డు అడ్వైజరీ కమిటి మాజీ మెంబర్ జక్కిడి ప్రభాకర్రెడ్డి ఆధ్వర్యంలో వనస్థలిపు రం బిజెపి నాయకులు వెంగళరా వునగర్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశం కోసం, ధర్మం కోసం, అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం బిజెపి అభ్యర్దిని గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. ప్రచార కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు నాయిని శ్రీ కాంత్రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా కౌన్సిల్ మెంబర్ చిట్టిప్రోలు రవికుమార్, వనస్థలిపురం డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు గంగాపురం రామాంజనేయులుగౌడ్, 106 బూత్ అధ్యక్షురాలు రూప, భారతీ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఇతర తీరప్రాంతాలలోని అనేక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా వర్షాలు ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున, రైలు కార్యకలాపాలు, ప్రయాణీకుల భద్రత దృష్ట్యా పరిస్థితి అవసరాన్ని బట్టి ఈ ప్రాంతంలో రైలు సేవల సరళిలో మార్పులు ఉండవచ్చు. ప్రస్తుతం, సికింద్రాబాద్ డివిజన్‌లోని తెలంగాణ ప్రాంతంలోనున్న మహబూబాబాద్ – డోర్నకల్ – ఖమ్మం సెక్షన్ల మధ్య భారీ వర్షాలు, కొన్ని స్టేషన్లలో నీరు నిలిచిపోవడం వల్ల ప్రభావితమయ్యాయి. అందువలన కొన్ని రైళ్లను నియంత్రించడం/రద్దు చేయడం/పాక్షికంగా రద్దు చేయడం/రీషెడ్యూల్ చేయడం జరిగింది, మరికొన్ని రైళ్లను దారి మళ్లించడం జరుగుతోంది. జోన్ మీదుగా నడపాల్సిన రైలు సర్వీసులు రాబోవు పరిస్థితులను బట్టి మారవచ్చు. పరిస్థితికి అనుగుణంగా వాటిని రద్దు చేయవచ్చు, దారి మళ్లించవచ్చు, రీషెడ్యూల్ చేయవచ్చు లేదా పాక్షికంగా రద్దు చేయవచ్చు.తెలుగు రాష్ట్రాల్లో మొంథా తుఫాను ప్రభావంతో సంభవించిన భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, వరద నీటి నిల్వల పరిస్థితి పై రైల్వే అధికారులు రాష్ట్ర అధికారులతో సన్నిహిత సమన్వయంతో నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. డివిజనల్, జోనల్ స్థాయిలో వార్ రూమ్‌లను ఏర్పాటు చేశారు మరియు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా ప్రభావితమైన ప్రదేశాలలో రైల్వే అధికారులు, సివిల్ డిఫెన్స్ సిబ్బంది, స్కౌట్స్ %ద% గైడ్స్ స్వచ్ఛందంగా సహాయ చర్యలలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంలో, రైలు ప్రయాణికులు ఈ క్రింది వాటిని గమనించాలని విజ్ఞప్తి – రైలు ప్రయాణికులు దయచేసి భారీ వర్షాలు, తుఫాను పరిస్థితుల వంటి ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరం అయితేనే తమ రైలు ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని అభ్యర్థించారు. రైలు సర్వీసుల రద్దు, మళ్లింపు, రీషెడ్యూల్ మొదలైన మార్పుల గురించి ప్రయాణీకులకు రిజర్వ్ చేసుకున్న టిక్కెట్లను బుక్ చేసుకునే సమయంలో ఇచ్చిన మొబైల్ నంబర్లకు ఎస్.ఎం.ఎస్ పంపడం ద్వారా తెలియజేయబడుతుంది. రైల్ వన్ , ఐ.ఆర్. సి. టి. సి , ఎన్. టి. ఈ. ఎస్ మొదలైన అధికృత ఆప్‌లు మరియు వెబ్సైట్ నుండి రైళ్ల తాజా సమాచారాన్ని తనిఖీ చేయవచ్చు లేదా విచారణ నంబర్ 139కి డయల్ చేయవచ్చు.

### గోషామహల్ నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధుల అవినీతిపై

## బస్తీ నిద్ర ద్వారా ప్రజల్లో చైతన్యం: గడ్డం శ్రీనివాస్ యాదవ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే,బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్లతోపాటు నియోజకవర్గంకు చెందిన మరో ఐదుగురు కార్పొరేటర్లు డ్రైనేజీ,విద్యుత్,రోడ్లువంటి స్థానిక సమస్యలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహారిస్తూ రాజభోగంను అనుభవిస్తున్నారని,వీరి అవినీతి,ఆక్రమాలపై నియోజకవర్గం ప్రజలకు వివరించి, వారిలో తగిన చైతన్యం తీసుకువచ్చేందుకే గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ తరపున బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారంచుట్టినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం గౌలిగూడలోని శ్రీ విఠోబా రుక్మిణి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రత్యేకంగా తన అనుచరులతోకల్సి బస్తీ నిద్ర పోస్టర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంకు చెందిన ఏమ్మెల్యే,బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్లు ,స్థానికులు ఇండ్లను నిర్మించుకునేవారినుంచి, వారి ప్రధాన అనుచరులద్వారా బలవంతంగా డబ్బులు వసూలు చేసుకోవడమేగాక,ప్రభుత్వ స్థలాలు,దేవాదాయ స్థలాలను కబ్జాకు పాల్పడుతూ,నియోజకవర్గంలో స్థానిక సమస్యలను ఏమాత్రం పట్టించుకోక గాలికివదిలివేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో బస్తీల్లో తిరిగి,ఓట్లను అభ్యర్థించి,గెలిచిన తర్వాత బస్తీ సమస్యలనుమాత్రం ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం ధనార్జనే ధ్యేయంగా వ్యవహారించి, అవినీతి,ఆక్రమాలకు పాల్పడుతున్నారని,వీరి పాలనపై తాను ప్రత్యేకంగా తన ఫౌండేషన్ తరపున బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారంచుట్టి, ప్రజల్లోకి వెళ్ళి బస్తీ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, బస్తీ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కరిస్తానన్నారు. స్థానిక ఏమ్మెల్యే,స్థానిక కార్పొరేటర్లు గోషామహల్ నియోజకవర్గంను అనాథగా మార్చారని,స్థానిక ప్రజలు బస్తీ సమస్యలను పరిష్కరించుకునేందుకు దారుసలాంలోని మజ్లీస్ పార్టీ కార్యాలయానికివెళ్ళి,స్థానిక ఏం.పి.కి మొరపెట్టుకునేదుస్థితి నెలకుందని, మజ్లీస్ పార్టీ నేతలు సైతం ఈ విషయాన్ని తన దృష్టికి తీసుకువస్తున్నట్లు,అందుకుగాను తాను హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయినందున, స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే బస్తీ నిద్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ఏమ్మెల్యే గుడిని దోచుకుంటేనే, బేగంబజార్ డివిజన్ కార్పొరేటర్‌మాత్రం ఏకంగా గుడి లింగాన్నిసైతం దోచుకుని,వారి కుటుంబాలు అంతా విలాసవంతమైన జీవితాన్ని గడుపుతుందని, వీరి అవినీతి,ఆక్రమాలను,దోపిడికి అడ్డుకట్ట వేసేందుకు తనవంతు బాధ్యతగా పోరాటం చేసేందుకే బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో గడ్డం గంగాధర్ యాదవ్ ఫౌండేషన్ తరపున నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ,నియోజకవర్గంకు చెందిన నిరుపేద విద్యార్థిని,విద్యార్థులకు తన కళాశాలలో ఉచితంగా ప్రవేశంను కల్పించానని,ఉన్నత విద్యను అందించానని, జాబ్ మేళాను నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించానన్నారు. బస్తీ నిద్ర కార్యక్రమానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో వెల్లడించి, ఈకార్యక్రమంకోసం ప్రత్యేకంగా ఓ చైతన్య రథాన్ని తయారుచేసుకుని,డివిజన్ల వారిగా బస్తీల్లోకివెళ్ళి బస్తీ నిద్ర కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపట్టేందుకు తగిన షెడ్యూల్‌ను ప్రకటిస్తానన్నారు. తాను ఈరోజు శ్రీవిఠోబా –రుక్మిణి దేవాలయంనుంచి బస్తీ నిద్ర కార్యక్రమానికి శ్రీకారంచుట్టేందుకు ఓ సెంటిమెంట్ ఉందని, గతంలో ఇక్కడినుంచే పలువురు ఏమ్మెల్యేలు ఎన్నికల్లో నామినేషన్ వేసేటపుడు,పోరాట కార్యక్రమాలు ప్రారంభించేముందు ఇక్కడి దేవాలయంనుంచే ప్రారంభించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో జి.జి.ఎఫ్. ప్రతినిధులు ఎస్. మహేష్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, జగదీష్ గుప్తా,దిగంబర్,మేఘ్యా నాయక్,అమర్,మహేష్ గౌడ్,సన్నీ,బద్రీ,రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## తోషిబా నుండి ఆవిష్కర్తలకు ఆహ్వానం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భవిష్యత్ ఐఓటీ సాంకేతికతను రూపుదిద్దే ఆవిష్కర్తలకు పెద్ద వేదికగా, తోషిబా డిజిటల్ సొల్యూషన్స్ కార్పొరేషన్ మరియు తోషిబా సాఫ్ట్‌వేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కలిసి "గ్రిడ్ డిబి క్లౌడ్ ఐఓటీ హ్యాకథాన్"ను నిర్వహించనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ 2026 జనవరి 31 నుండి ఫిబ్రవరి 1 వరకు బెంగళూరులో రెండు రోజుల పాటు జరగనుంది. మైక్రోసాఫ్ట్ అజూర్ మార్కెట్‌ప్లేస్‌లో అందుబాటులో ఉన్న తోషిబా యొక్క ఫుల్లీ మేనేజ్డ్ టైమ్ సిరీస్ డేటాబేస్ గ్రిడ్ డిబి క్లౌడ్‌ను ఉపయోగించి, రియల్‌టైమ్ ఐఓటీ అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడంలో స్టార్టప్‌లు, విద్యార్థులు, డెవలపర్లు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ హ్యాకథాన్ ప్రత్యేక అవకాశం కల్పిస్తోంది.ఇటీవల ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన గ్రిడ్ డిబి క్లౌడ్, డిజిటల్ పరివర్తనలో కీలక పాత్ర పోషిస్తోంది. పెద్ద మొత్తంలో డేటాను సేకరించి, విశ్లేషించి, కొత్త వ్యాపార అవకాశాలను సృష్టించడంలో ఈ సాంకేతికత సహకరిస్తుంది. వేగవంతమైన డేటా ఇంజెక్షన్, తక్కువ లేటన్సీ క్వెరీలు, మరియు విశ్వసనీయతతో రియల్‌టైమ్ అనలిటిక్స్, పరిశ్రమలలో మిషన్–క్రిటికల్ ఆపరేషన్లకు ఇది కీలక మద్దతు అందిస్తోంది.హ్యాకథాన్‌లో పాల్గొనేవారు స్మార్ట్ తయారీ, శక్తి, మొబిలిటీ, ఆరోగ్య సంరక్షణ వంటి విభిన్న రంగాలలో వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే ఐఓటీ ఉత్పత్తులను రూపొందించడానికి అవకాశం పొందుతారు. ఆన్‌లైన్ సబ్మిషన్ల ద్వారా ఎంపిక చేయబడిన అగ్ర ఐదు జట్లు ఫైనల్ రౌండ్‌లో పోటీ పడతాయి.దరఖాస్తుల కోసం చివరి తేదీ 2025 డిసెంబర్ 14.మరిన్ని వివరాలు మరియు నమోదు కోసం అధికారిక వెబ్‌సైట్ "గ్రిడ్ డిబి క్లౌడ్ ఐఓటీ హ్యాకథాన్"ను సందర్శించండి. టెక్ రంగంలో కొత్త ఆలోచనలకు వేదికగా మారనున్న ఈ హ్యాకథాన్‌పై ఐటీ వర్గాల దృష్టి నిలిచింది.

## దీపావళి షాపింగ్‌లో క్రెడిట్ కార్డులదే హవా

- 42 శాతం మంది రూ.50,000 పైగా క్రెడిట్ కార్డుతో ఖర్చు
- 91 శాతం మంది క్రెడిట్ కార్డ్ ఆఫర్లను దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్లు
- 48 శాతం మంది ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో షాపింగ్
- పైసాబజార్ సర్వేలో వెల్లడి

paisabazaar.com
HAR SAPNA HOGA SACH

హైదరాబాద్, మేజర్ న్యూస్: దీపావళి షాపింగ్లో క్రెడిట్ కార్డుల హవా స్పష్టంగా కనిపించిందని పైసాబజార్ సీఈఓ సంతోష్ అగర్వాల్ తెలిపారు. పైసాబజార్ నిర్వహించిన సర్వేలో ఈ వివరాలు వెల్లడయ్యాయన్నారు. ఈ ఏడాది దీపావళి సందర్భంగా 42 శాతం మంది క్రెడిట్ కార్డ్ వినియోగదారులు రూ.50,000 పైగా ఖర్చు చేసినట్లు వెల్లడైందన్నారు. వీరిలో 22 శాతం మంది రూ.50,000 నుంచి రూ.లక్ష వరకు, 20 శాతం మంది రూ.లక్షకు పైగా క్రెడిట్ కార్డుల ద్వారా ఖర్చు చేశారని తెలిపారు. ఈ సర్వేలో 2300 మందికి పైగా పాల్గొన్నారన్నారు. దీపావళి సమయంలో ఇంటి వినియోగ పరికరాలు (25 శాతం), మొబైల్స్, గాడ్జెట్లు, యాక్సెసరీలు (23 శాతం), దుస్తులు (22 శాతం) కొనుగోలు చేసిన విభాగాలుగా నిలిచాయన్నారు. ఫర్నిచర్, హోమ్ డెకర్ (18 శాతం), బంగారం, ఆభరణాలు (12 శాతం) కూడా క్రెడిట్ కార్డుల ద్వారా కొనుగోళ్ళు జరిగాయన్నారు. ఈ సందర్భంగా పైసాబజార్ క్రెడిట్ కార్డ్ విభాగాధిపతి రోహిత్ చబ్బర్ మాట్లాడుతూ ఈ ఏడాది సర్వేలో వ్యూహాత్మకంగా ఆలోచించే వినియోగదారులు పెరుగుతున్నారన్న విషయం స్పష్టమవుతోందని తెలిపారు. తమ క్రెడిట్ కార్డుల ప్రయోజనాలను గరిష్టం చేసుకునేలా కొనుగోళ్లు ప్లాన్ చేస్తున్నారన్నారు. ఆన్‌లైన్ కావచ్చు, ఆఫ్‌లైన్ కావచ్చు వారు సౌకర్యం, ఆదా, రివార్డులు అన్నింటినీ సమన్వయం చేస్తూ కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. క్యాష్‌బ్యాక్, రివార్డ్స్, నో–కాస్ట్ ఈఎంఐ, వ్యాపార సంస్థల డిస్కౌంట్లు ఇవన్నీ పండుగ షాపింగ్‌లో క్రెడిట్ కార్డులను ఒక అత్యవసర భాగంగా మార్చాయన్నారు. అజియో, నైకా, జెప్టో, టాటా క్లిక్ వంటి ఇతర ఈ–కామర్స్ ప్లాట్‌ఫార్మ్‌లు కలిపి మొత్తం 32 శాతం మార్కెట్ షేర్‌ను పొందినట్లు సర్వే తెలియజేసిందని పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XIV ADDL JUDICIAL MAGISTRATE OFFIRST CLASS CUM XIV JUNIOR CIVIL JUDGE R.R.DISTRICT AT HAYATHNAGAR**

O.S. No 878 of 2025

Between

GantaVenu Reddy son of G.Lohith Reddy, aged about 35 years, Occ: Business, R/o.3-9-526/2/3, Sri Rama Hills, Near Sahara Estates, L.B.Nagar, Hayathnagar, R.R.Dist-500068. … Plaintiff

AND

1.ThasildharAbdulapurmet, R.R.dist ..Defendent No.1

2. To All other Concern. ..Defendant No.2

NOTICE to Defendant No.2

ALL OTHER CONCERNED

The general public hereby take notice that the above O.S.NO 878/2025 filed by the Plaintiff's to declare the legal heirs of Late GantaNagamani she died on 26-08-2025 due to ill-health at his resident H.No 3-9-526/2/3, Sri Rama Hills colony, Mansoorabad, L.B.Nagar, R.R.Dist and also the successor of the below scheduled property Who ever having any objections or claims over the said issue may appear before the above said court on 10-11-2025 at 10:30 AM either in person or through an Advocate, otherwise the matter will be decided on merits according to law.

SHEDULED OF PROPERTY

All that premises House Bearing Open plot Bearing No.42, Admeasuring 400Sq.yds or 334.44 Sq.Mts in survey No.35,36,37 and 38, Situated at Abdullapur village and Gram panchayat, Hayathnagar Revenue mandala, R.R.District,Telangana State and bounded by:NORTH: Plot No.41, SOUTH: 25' Ft wide Road, EAST 25' Ft wide Road WEST: Plot No. 27.

//BY ORDER OF COURT//
**P.KRISHNA,** ADVOCATE'S
H.NO: 9-33/III floor, Lingala complex,Dilsuhnagar main Road, Hyderbad-500060. CELL : 9885355250

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE :: MEDCHAL-MALKAJGIRI DISTRICT : : AT: KUSHAIGUDA**

O.S.NO. 773 OF 2025

BETWEEN:

Sri Nanjundaiah Natesh and another . Plaintiffs

AND

The Mandal Tahsildhar - Malkajgiri and another ….Defendants

To

All Concerned

The General public hereby informed thatSri Nanjundaiah Natesh and other have filed a suit for Declaration of Legal Heirs to declare the Plaintiffs are the legal heirs ofLate Smt. Leela Natesh who was died on 27th February, 2010. The case is posted for any claims are objections on 31-10-2025 from any concern. Hence if any person is/are having any claims/objections they may appear before this Hon'ble Principal Junior Civil Judge::M.M. Dist at Kushaiguda on 31-10-2025 at 10:30am failing which the matter will be decided on the material available.

(By order of the Court)
Sd/-
**SURENDER RAO PENCHALA**
Advocates
H.No.LIG - 97, TSIIC Colony, Post: ECIL,Hyderabad -500062
Cell No. 7997444488

# రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన అవసరం

## ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలతో పాటుగా వాహనాల కండిషన్ సరిగ్గా లేకపోవడం, పర్యావరణ ప్రతికూల పరిస్థితులలో కూడా డ్రైవ్ చేయడం, లాంగ్ జర్నీలో డ్రైవర్లకు రెస్ట్ లేకపోవడం తదితర కారణాలతో రోజుకు 1317 రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటే 470 మంది చనిపోతున్నారని, కాళ్ళు చేతులు విరగడం, అంగ వైకల్యంతో సుమారు 1242 మంది బాధ పడుతున్నారని, రోడ్డు ప్రమాదాలకు రహదారుల నిర్మాణాల్లో లోపాలు కూడా కారణమని యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండీల్య అన్నారు.గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ అండ్ హై వేస్ ఆధ్వర్యంలో సివిల్ అండ్ ట్రాన్స్ పోర్టేషన్ విభాగం రోడ్ యాక్సిడెంట్స్ పై ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో బుధవారం రోజు న సందీప్ శాండీల్య మాట్లాడుతూ... 2023 లో 4 లక్షల 43 వేల రోడ్ ప్రమాదాల్లో 4 లక్షల 61వేల మంది అంగ వైకల్యం పొందడం బాధాకరమన్నారు. తమిళనాడు రాష్ట్రం రోడ్డు ప్రమాదాల్లో మొదటి స్థానం ఉంటె, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో రోడ్ ప్రమాదాలతో ఎక్కువ మంది గాయపడుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలకు ఓవర్ స్పీడ్ ప్రధాన కారణం కాగా, మద్యం తాగి నడపడం, సేఫ్టీ ప్రమాణాలు పాటించకపోవడం, రోడ్లపై ఏర్పడిన గుంతలను, ఇతర ప్రమాదకరమైన వాటిని అధికారులు చెక్ చేయకపోవడం మొదలైనవన్నీ ఎంతో మంది జీవితాల్లో చీకట్లను నింపుతుందన్నారు. 70 శాతం రోడ్ ప్రమాదాలు నేషనల్ హై వేస్ పైన జరుగుతుండగా, స్టేట్ అండ్ డిస్ట్రిక్ట్ రోడ్డు ప్రమాదాల్లో పాదచారులు ఎక్కువ మంది చనిపోవడం బాధాకరమన్నారు. మద్యం మత్తులో రోడ్ పైన నడవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ రహదారులను దాటడం, నిర్లక్ష్యంతో సిగ్నల్ జంప్ చేయడం ప్రజలు మానుకోవాలన్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ... రోడ్ ఆక్సిడెంట్ సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు ఎస్కీ లో ఎక్కువగా చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు చేయూత అందిస్తున్న డాక్టర్ గురువారెడ్డి ఆధ్వర్యంలో పనిచేస్తున్న సర్వేజనా ఫౌండేషన్ తో కూడా ఎస్కీ ఒప్పందం చేసుకుందని, రోడ్ ప్రమాదాల నియంత్రణకు యునైటెడ్ నేషన్స్ ప్రతిపాదించిన సేఫ్టీ వెహికల్ డిజైన్స్, సేఫర్ రోడ్ యూజర్స్ , గ్రీన్ ఫీల్డ్ హై వేస్, పోస్ట్ క్రాష్ కేర్ మొదలైనవి అమల్లోకి రావాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో సివిల్ ట్రాన్స్ పోర్టేషన్ హెడ్ డాక్టర్ ఆర్. వెంకటరెడ్డి, ఫ్యాకల్టీ సి.హెచ్ తిలక్, సునీత తదితరులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి అభ్యర్థులు హాజరైనారు.

## రెడ్‌క్రాస్ బాలికల ఉన్నత పాఠశాల గోడలకు పెయింట్ చేసిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణిల చొరవతో నగరంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణానికి రంగులు దిద్దే కార్యక్రమంకు బుధవారం విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి విచ్చేసి,ప్రత్యేకంగా పాఠశాల గోడలకు పెయింట్ వేశారు. పాఠశాల ప్రాంగణం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి యునైటెడ్ వే ,ఏ అండ్ ఏ ఇన్‌స్ట్రక్షన్ అండ్ డెవలపర్,వెల్స్ ఫార్గో అనే స్వచ్ఛంధ సంస్థల సహకారంతో పెయింట్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ హైదరాబాద్ బ్రాంచ్ చైర్మన్ మామిడి భీమ్‌రెడ్డి,,పాఠశాల హెచ్.ఓ. సుచిత్ర,ఎన్జీవో సభ్యులు మురళికృష్ణ,యశ్వంత్,షేక్ అజహర్,టిజివో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,ఉపాధ్యక్షులు డా. కె. విద్యాసాగర్,జాయింట్ సెక్రెటరి అందె శ్రీధర్‌రెడ్డి, కంజుమర్ కాన్సస్ట్రేషన్ ఆఫ్ ఇండియా రవికుమార్‌తోపాటు పాఠశాల సిబ్బంది,వాలంటీర్ల సిబ్బంది పాల్గొన్నారు.

# బొమ్మ మోహన్ కృష్ణకు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు







మాదాపూర్,మేజర్ న్యూస్ : మదర్ ఫౌండేషన్ ఫౌండర్ మల్లికార్జున రావు నేతృత్వంలో మెగాసిటీ నవ కళావేదిక పేరిట మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94 వ జన్మదినం సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు 2025 ప్రదానోత్సవ కార్యక్రమం బిర్లా ప్లానెటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి,మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి,సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పలు రంగాల్లో సేవ కార్యక్రమాలు నిర్వహించిన వారికి అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా బొమ్మ మోహన్ కృష్ణకు మెట్రిక్స్ ల్యాబ్ లో ఐటీ అడ్మినిస్ట్రేటర్ గా ఉద్యోగం చేస్తూ, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డును అదుకున్నారు. ఈ సందర్భంగా మోహన్ కృష్ణ కుటంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం మోహన్ కృష్ణ మాట్లాడుతూ మెగా సిటీ నవ కళావేదిక అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు అందించడం సంతోషంగా ఉందని,ఈ ఉత్సహంతో మరిన్నిసేవ కార్యక్రమాలు చేపడతానని ఆయన అన్నారు.

## ఆకట్టుకున్న బావిగడ్డ వారి బొమ్మల కొలువు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బొమ్మల కొలువు పిల్లలను ఆకట్టుకోవడమే కాకుండా పెద్దలను ఆలోచింప చేస్తున్న అద్భుత దృశ్యానికి, ఆదర్శ ఘట్టానికి బావిగడ్డ వారి ఇల్లు నెలవయ్యింది. తన కూతురు బొమ్మల కొలువు చూడడానికి పక్కింటికి వెళుతుందని తన ఇంట్లోనే బొమ్మల కొలువును ప్రారంభించింది బావిగడ్డ సుశీలమ్మ. అప్పుడు ప్రారంభించి కొనసాగిస్తున్న తంతును చూసి ఇప్పుడు మనవరాళ్లు కూడా ఆస్వాదిస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు సుమారు 50ఏళ్లుగా తన నివాసంలో బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తున్నట్లు సుశీలమ్మ, ఆమె కుటుంబ సభ్యులు మట్లాడుతూ 80 ఏళ్ల వయసులో కూడా బొమ్మల కొలువును ఏర్పాటు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కేవలం 3 బొమ్మలతో ప్రారంభమైన బొమ్మల కొలువు ఇప్పుడు వందల బొమ్మలతో ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సుశీలమ్మ మాట్లాడుతూ తాము అద్దెకు ఉన్న ఇంట్లో యజమాని బొమ్మల కొలువు పెడితే వాటిని చూడడానికి తన కూతురు వారింటికి తరచుగా వెళ్లడం చూసి తన ఇంట్లోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొని 1978 లో కేవలం మూడు బొమ్మలతో ప్రారంభించినట్లు తెలిపారు. దేవుళ్లు, దేవతలతో పాటు అధునాతన సమాజంలో వెలుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఆ దుస్తులను కుట్టడమే కాకుండా పూసలు వస్త్రాలను కూడా ఆమె స్వయంగా తయారు చేసినట్లు కొడుకులు, కోడళ్లు, కూతుర్లు తెలిపారు. వీటిని చూడడానికి చుట్టుపక్కల వారితో పాటు స్నేహితులు కూడా వచ్చి చూసి ఆనందిస్తారని వెల్లడించారు. బొమ్మల కొలువు యొక్క వైశిష్ట్యాన్ని సుశీలమ్మ కుటుంబ సభ్యుల భావిగడ్డ మురళీదర్ అమృత, వెంకటేష్ రాజేశ్వరి, దేవేందర్ కుమార్, మాధవి దంపతులు వివరించారు.

## బాశెట్టి అశోక్ ఆకస్మిక మరణం,,,

### సంగీత ప్రియులకు తీరని లోటు - కాంగ్రెస్ నేతల నివాళి



చార్మినార్, మేజర్ న్యూస్: ప్రముఖ గాయకుడూ బాశెట్టి అశోక్ ఆకస్మిక మరణం సంగీత ప్రియులకు తీరని లోటని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. బుధవారంనాడు మంగళహాట్ లోనిబాశెట్టి అశోక్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను బి సి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్, కాంగ్రెస్ నాయకులు పులిపాటి రాజేశ్ కుమార్, జీ. దినేష్, ఆకుల రవీందర్ తదితరులు పరామర్శించారు.గత 35 సంవత్సరాలు గా చారిత్రాత్మక చార్మినార్ వద్ద జరుగుతున్న రాజీవ్ గాంధీ సధ్భావన యాత్ర స్మారక సమావేశంలో భగవత్ గీత శ్లోకాలతో అలరి స్తూ వచ్చిన బాశెట్టి అశోక్ ఈ నెల 27వ తేదీన గుండె పోటుతో ఆకస్మికంగా మరణించారని ఆయన సేవలను కాంగ్రెస్ నేతలు స్మరించుకొన్నారు. ప్రముఖ గాయకుడు ఘంటసాల ను మరపించే విధంగా బాశెటట్టి అశోక్ శ్లోకాలను పాడి తెలుగు, హిందీ, ఇంగ్లీష్ లలో వివరించి అందరిని ముగ్ధులు చేసేవారని వారు గుర్తుచేసుకొన్నారు.

## జూబ్లీహిల్స్ లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు అవసరం!

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మక ప్రాంతంగా పేరుగాంచిన జూబ్లీహిల్స్‌లో వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు, సినీ కార్మికులు, చిన్న ఉద్యోగులు, చిన్న వ్యాపారస్తులు నివసిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల లేని పరిస్థితి స్థానిక ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది.ప్రస్తుతం జూబ్లీహిల్స్ పరిసరాల్లో ఉన్న ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు అధికంగా ఉండటంతో, పేద కుటుంబాల విద్యార్థులు ఆర్థికంగా భారమై, తమ చదువును మధ్యలోనే ఆపివేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మా పిల్లలు చదువుకోవాలనుకుంటున్నారు, కానీ ప్రైవేట్ కళాశాలల్లో ఫీజులు తీరడం లేదు. దగ్గరలో ప్రభుత్వ కళాశాల ఉంటే మా పిల్లల భవిష్యత్తు మారిపోతుంది” అని స్థానిక నివాసితులు చెబుతున్నారు.

జూబ్లీహిల్స్‌లోని పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలలో చదువు మీద ఆసక్తి, ప్రతిభ ఉన్నా అవకాశాల లోపం కారణంగా వారిలో చాలామంది కూలి పనులు లేదా చిన్న ఉద్యోగాలకు వెళ్లాల్సి వస్తోంది. వీరికి సరైన వేదిక లభిస్తే రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చే ప్రతిభావంతులుగా ఎదగగలరని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ప్రజలు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, జూబ్లీహిల్స్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల స్థాపనకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు ఒక ఆశాకిరణంగా మారుతుందని వారు నమ్ముతున్నారు.

# ‘లేబర్ కార్డ్’ ను సద్వినియోగం చేసుకోవాలి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: లేబర్ కార్డును సద్వినియోగం చేసుకోవాలని

**-హేమంత్ పటేల్, బీఆర్ఎస్ సీనియర్ నేత**

బీఆర్ ఎస్ సీనియర్ నేత హేమంత్ పటేల్ కోరారు. బుధవారం ఆయన వినాయక్ నగర్ 137 వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీలో అభయాం జనేయ స్వామి టెంపుల్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బంగారు మల్లేష్ చారితో కలిసి పలువురు కార్మికులకు లేబర్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా హేమంత్ పటేల్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి సంబంధించిన కార్మికులందరూ లేబర్ కార్డును తప్పకుండా తీసుకోవాలని కోరారు. ఈ కార్డు మీకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లేబర్ కార్డు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు, స్థానికులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ జెండా ఎగరాలి

**-లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని షేక్ పేటలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తి**

**- అపార్ట్‌మెంట్ వాసులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశం**

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ లో సమస్యలు తాండవిస్తున్నాయని, పరిష్కారం చూపాల్సిన ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ నిన్విస్మరించాయని, గత ప్రభుత్వం, ఈ ప్రభుత్వం కూడా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టలేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్పేట్ డివిజన్ లోని వివిధ అపార్ట్మెంట్ వాసులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ సంపూర్ణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందన్నారు. జూబ్లీహిల్స్ లో ఉన్న బస్తీలు, అపార్ట్మెంట్స్ ప్రాంతాలు అభివృద్ధి చెయ్యడానికి బీజేపీ కి అవకాశం ఇవ్వాలన్నారు. బీజేపీ పట్ల అంకితభావం తో పని చేసే దీపక్ రెడ్డి గెలిచిన తర్వాత జూబ్లీహిల్స్ ని ఆదర్శవంతం గా రూపుదిద్దతారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



# ‘ఆక్వా రీజియా - ది స్కూల్ క్విజ్ 2025’ విజేతగా ఆర్మీ పబ్లిక్ స్కూల్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: టైమ్, సీఎల్ఏ ప్రెప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ఆక్వా రీజియా %-% ది స్కూల్ క్విజ్ 2025’లో హైదరాబాద్ రీజినల్ ఫైనల్స్‌లో ఆర్మీ పబ్లిక్ స్కూల్ (బోలారం) విజయం సాధించింది. ఈ క్విజ్ పోటీ బషీరబాగ్‌లోని భారతీయ విద్యాభవన్ లో జరిగింది. ముందుగా ‘ఆక్వా రీజియా %-% ది సైన్స్ క్విజ్’ పేరుతో నిర్వహించిన ఈ పోటీ 2007లో ప్రపంచంలోనే అతిపెద్ద క్విజ్ కార్యక్రమంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఈసారి జ్ఞాన్ ప్రకాష్ లెంకా, భవ్యమన్ శర్మలతో కూడిన ఆర్మీ పబ్లిక్ స్కూల్ జట్టు రీజినల్ ఫైనల్స్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. వీరు నాగ్‌పూర్ కు చెందిన అంబేద్కర్ కాలేజ్ విద్యార్థులు పార్థ్ రవీంద్ర తోటే, శ్రీవల్లభ నచికేత్ చాబుక్స్వార్ జట్టును ఫైనల్ రౌండ్‌లో ఓడించారు. లిటిల్ ఫ్లవర్ స్కూల్ (ఉప్పల్)కు చెందిన సీ. ప్రభాత్, ఎన్ రిధాంశుల జట్టు సెకండ్ రన్నర్-అప్గా నిలిచింది. ముందుగా హైదరాబాద్ సిటీ ఫైనల్స్ నిర్వహించారు. పాఠశాల స్థాయి లిఖిత పూర్వ పరీక్షల్లో మెరుగైన ప్రదర్శనతో అర్హత సాధించిన 230 జట్లు (460 మంది విద్యార్థులు) ఈ దశలో పాల్గొన్నారు. మొత్తంగా ట్విన్ సిటీస్‌లోని 40 పైగా పాఠశాలల నుంచి సుమారు 9,000 మంది విద్యార్థులు ప్రాథమిక రౌండ్లలో పాల్గొన్నారు. వీరిలో 460 మంది సిటీ ఫైనల్స్‌కు అర్హత సాధించారు. చివరగా హైదరాబాద్‌కు చెందిన ఆరు జట్లు స్టేజ్‌పై జరిగిన ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధించాయి. టైమ్ వ్యవస్థాపక డైరెక్టర్ మానేక్ ఎన్ దారువాలా సిటీ, రీజినల్ ఫైనల్స్ విజేతలు, ఫస్ట్ రన్నర్-అప్, సెకండ్ రన్నర్-అప్ జట్లకు నగదు బహుమతులు, ట్రోఫీలు అందజేశారు. హైదరాబాద్ రీజినల్ ఫైనల్స్‌లో విజయం సాధించిన ఈ జట్టు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, విదర్భ ప్రాంతాల తరపున వచ్చే నెల బెంగళూరులో జరగనున్న నేషనల్ ఫైనల్స్‌లో పాల్గొననుంది. ఈ సందర్భంగా క్విజ్‌మాస్టర్ భరత్ సీ జైన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ‘ఆక్వా రీజియా’ యువతలో ఉన్న అపారమైన ప్రతిభను గుర్తు చేస్తుందన్నారు. హైదరాబాద్ రీజినల్ ఫైనల్స్‌లో పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహం, ఆసక్తి, ప్రశ్నించే తత్వం, మేధస్సు అద్భుతంగా ఉన్నాయన్నారు. ఈ వేదిక కేవలం జ్ఞానాన్ని పరీక్షించడమే కాదని, అన్వేషణ భావన, నేర్చుకునే స్ఫూర్తిని కూడా వేడుక చేసుకునే వేదిక అన్నారు. ఈ భావాలు భవిష్యత్తు ఆలోచనా నాయకులను, ఆవిష్కర్తలను తీర్చిదిద్దుతాయని తెలిపారు. ఆక్వా రీజియా 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులకు అందుబాటులో ఉండే జాతీయ స్థాయి క్విజ్ పోటీ. ఇది దేశవ్యాప్తంగా 40కు పైగా నగరాలు, ప్రాంతాల్లో నిర్వహించబడుతుంది. హైదరాబాద్, చెన్నై, ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా వంటి ప్రముఖ నగరాలు ఇందులో ఉన్నాయి. 2006లో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ క్విజ్‌లో 2.6 మిలియన్లకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఏడాది 2025 ఎడిషన్లో దేశం నలుమూలల నుంచి 90,000కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీలో కార్తీకమాస ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకొని కార్తీకమాసవిశిష్టత, కార్తీకపురాణం లోని అంశాల పై ప్రవచనాలు సప్తాహం నేటి నుండి నవంబర్ 5 , కార్తీక పౌర్ణమి వరకు నిర్వహించడం జరుగుతుంది. హైదరాబాద్ జిల్లా లో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వివేకనగర్, చిక్కడుపల్లి, హైదరాబాద్ నందు, రంగారెడ్డి జిల్లా శ్రీ శివ మార్కండేయ దేవాలయం, ఎన్జీవో కాలనీ, వనస్థలిపురం నందు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, కుత్బుల్లాపూర్ నందు, వికారాబాద్ జిల్లా శ్రీ మారుతీ మందిర్, శివారెడ్డి పేట, వికారాబాద్ నందు నిర్వహించడం జరుగును.పవిత్రమైన కార్తీకమాసం జరిగే కార్యక్రమాలలో



అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

## అక్షర శిల్పిబ్నింరచించిన పుస్తకాలవిష్కరణ



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 29 : బహుముఖ ప్రజ్ఞాశాలి, అక్షరశిల్పి బ్నిం అని ప్రముఖ సినీగేయ రచయిత రామ జోగయ్యశాస్త్రి కొనియాడారు. ప్రముఖ రచయిత, కార్టూనిస్ట్ బ్నిం పుట్టిన రోజు సందర్భంగా ఆయన రచించిన అనగనగా బ్నిం కథలు, సెల్ఫీ రామాయణం పుస్తకాల ఆవిష్కరణ సభ అక్షజ్ఞ పబ్లికేషన్స్ నిర్వహణలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ సినీ గేయ రచయిత రామ జోగయ్యశాస్త్రి, సినీదర్శకుడు ఆదిత్య, వైద్యుడు డా. శిష్టా చంద్రశేఖర్, పింగళి వెంకటేశ్వరరావు, సింగం లక్ష్మీనారాయణ, సీనియర్ సంపాదకుడు వల్లీశ్వర్, శ్రీదేవి తదితరులు పాల్గొని బ్నిం రచించిన అనగనగా బ్నిం కథలు, సెల్ఫీ రామాయణం పుస్తకాలతో పాటు అమ్మ మనస్సు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్నిం రచించిన పుస్తకాలు సమాజానికి ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని రచనలు చేయాలని ఆకాంక్షించారు. సభకు అక్షజ్ఞ వెంకట్ స్వా గతం పలికారు. అనంతరం అనగనగా పుస్తకాన్ని బ్నిం కుటుంబసభ్యులకు అంకితమి చ్చారు. సభకు ముందు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## జూబ్లీహిల్స్‌లో ‘బీఆర్ఎస్’ ను గెలిపించండి : మోనార్ భాగ్యానంద్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపి నాథ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత మోనార్ భాగ్యానంద్ రావు కోరారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఆయన మౌలాలి డివిజన్ కు చెందిన నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు. జూబ్లీ హిల్స్ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం చేశారు. తమకు కేటాయిం చిన బూత్ లలో ఇంటిఇంటీకీ వెళ్లి ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గౌలీకర్ దినేష్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పేపర్ బాయ్ టు ఎడిటర్‌లి గా ఎదిగిన వినయ కుమార్ జీవిత చరిత్ర ను సుందరయ్య కళా నిలయం లో ఆవిష్కరించారు పుస్తకావిష్కర్త హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాదారాణి మాట్లాడుతూ పాత్రికేయ వృత్తికి నిఘంటువుగా భాసిల్లిన మహెూన్నతుడని అన్నారు మీడియా చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డిఅల్లం నారాయణ (పూర్వ మీడియా చైర్మన్)మాజీ సమాచార హక్కు కమీషనర్ మాడభూషి శ్రీధర్ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి కృష్ణ, పెద్ద అమ్మాయి ఉజ్వల వేదిక పై ఆహ్వానించారు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి

# జీవితంలో క్రీడలది కీలక భూమిక

## గీతం క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రొఫెసర్ చిన్నప రెడ్డి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒకరి వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో, సృజనాత్మకత, శ్రేయస్సులను పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని వరల్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అలయన్స్ బోర్డు డైరెక్టర్, గ్లోబల్ కమ్యూనిటీ హెల్త్ టెక్నికల్ హెడ్ ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్పోర్ట్స్ డైరెక్టరేట్, గస్టో–2025–26 పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్–విశ్వవిద్యాలయ, అంతర్–కళాశాల క్రీడా పోటీలను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రాంతంలోని పలు విశ్వవిద్యాలయాలు, కళాశాలల నుంచి వచ్చిన యువ క్రీడాకారులను ఉద్దేశించిన ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డి మాట్లాడుతూ, 'ఆట ఉద్యోగం కోసం కాదుబీ ఇది వినోదం, ఉత్తేజం, పునర్జీవనం కోసం' అన్నారు. విద్యార్థులు తమ ఆసక్తి, అభిరుచి అనుగుణంగా ఎంపిక చేసుకుని, జీవితాన్ని కొనసాగించాలని ఆయన ప్రోత్సహించారు. క్రీడలలో పాల్గొనడం వల్ల అభ్యాసం, జ్ఞాపకశక్తి, ఉపాధి అవకాశాలు ఎలా పెరుగుతాయో ఆయన పలు అంతర్జాతీయ, జాతీయ ఉదంతాలను ఉటంకిస్తూ చెప్పారు. విద్యతో పాటు పాఠ్యేతర కార్యకలాపాలలో పాల్గొన్న విద్యార్థులు రాణించిన ఉదాహరణలను ఆయన వివరించారు. ముఖ్య అతిథిగా క్రీడా పోటీలను ప్రారంభించిన ప్రొఫెసర్ చిన్నప్పరెడ్డిని గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య–క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి సత్కరించారు. గస్టో–2025–26లో క్రికెట్, వాలీబాల్, టేబుల్ టెన్నిస్, ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్, బాస్కెట్ బాల్ వంటి ఉత్కంఠభరితమైన క్రీడా పోటీలుంటాయి. ఈ పోటీలలో సిద్దార్థ, ఎంజీఐటీ, ఎంఎల్ఆర్డీ, భవన్స్ లయోలా అకాడమీ, మహీంద్రా, ఎన్ఐసీఎంఏఆర్, కేఎల్ యూ–హెచ్, వీఎన్ఆర్ వీజేఐటీ లతో పాటు గీతం వంటి ప్రఖ్యాత సంస్థల జట్లు పోటీపడుతున్నాయి. ప్రాంగణాన్ని నైపుణ్యం, సంకల్పం, క్రీడా స్ఫూర్తి యొక్క శక్తివంతమైన వేదికగా మారుస్తున్నాయి. మూడు రోజుల పాటు ఉత్కంఠభరితంగా, స్నేహపూర్వక జరిగే ఈ పోటీలు గస్టో యొక్క నిజమైన స్ఫూర్తిని, ఆట, అభిరుచి, పట్టుదలను ప్రతింబింబిస్తున్నాయి.

# పరభాష కంటే మాతృభాషే ముద్దు

## గీతం జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో వేగా కన్వేయర్స్ ఎండీ శ్రీనివాస్ గరిమెళ్ల

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: స్థానిక భాషలలో ఆవిష్కరణ, శాస్త్రీయ ప్రసంగాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, మాతృభాషలో వ్యక్తీకరించే ఆలోచనలు తరచుగా లోతైన అర్థాన్ని, సృజనాత్మకతను కలిగి ఉంటాయని వేగా కన్వేయర్స్ అండ్ ఆటోమేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గరిమెళ్ల అన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లో నిర్వహిస్తున్న మూడు రోజుల ద్విభాషా జాతీయ సదస్సు 'ఫ్రాంటియర్ టెక్నాలజీల పరివర్తన ప్రభావం: పునరుత్పాదక శక్తి, శక్తి సమీకరణ, భూతాపం'ను బుధవారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ)లోని భారతీయ భాషాభివృద్ధి, పోషణకు మద్దతు (వీఏఏఎన్ఐ లేదా వానీ) పథకం సౌజన్యంతో దీనిని ఏర్పాటు చేయనున్నారు. గీతంలోని సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సులో జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ–2020) దార్శనికతకు అనుగుణంగా, కృత్రిమ మేధస్సు, ఐవోటీ, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ప్రధాన సాంకేతికతలపై తెలుగులో చర్చలు జరుగుతున్నాయి. సభను ఉద్దేశించి శ్రీనివాస్ గరిమెళ్ల ప్రసంగిస్తూ, మనం ఆంగ్లంలో మాత్రమే కలలు కనకూడదు లేదా ఆవిష్కరణలు చేయకూడదు అని హితబోధ చేశారు. ఆంగ్లంపై ఆధారపడకుండా అభివృద్ధి చెందిన పలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు, భారతీయ శాస్త్రవేత్తలను పేర్లను ఆయన ఉటంకించారు. ఆవిష్కరణలను పెంపొందించడానికి తెలుగులో ఆలోచించి వ్యక్తపరచాలని విద్యార్థులు, పరిశోధకులను ఆయన ప్రోత్సహించారు. పునరుత్పాదక ఇంధన రంగంలో భారతదేశం యొక్క పురోగతిని గరిమెళ్ల ప్రధానం ప్రస్తావిస్తూ, దేశం యొక్క పునరుత్పాదక ఇంధన సామర్థ్యం 2030 నాటికి ప్రస్తుత 180 %–% 200ల నుంచి 500 గిగావాట్లకు చేరుకుంటుందని, వాహనాలన్నీ 2040 నాటికి స్థిరమైన శక్తితో పనిచేస్తాయని అంచనా వేశారు. సభాధ్యక్షత వహించిన స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్



ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, ఈ ప్రతిష్టాత్మక సదస్సు నిర్వహించడానికి గీతంను ఎంపిక చేసినందుకు ఏఐసీటీఈకి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రత్యామ్నాయ ఇంధనంలో భారతదేశం సాధించిన పురోగతిని, గుజరాత్ లో రాబోయే ప్రపంచంలోనే అతిపెద్ద సౌర విద్యుత్ ప్లాంటు, పవన, విద్యుత్ వాహన సాంకేతికతలకు పెరుగుతున్న ప్రాముఖ్యతను ఆయన విశదీకరించారు. దక్షిణ కొరియా సహకారంతో గీతం నిర్వహిస్తున్న పవన శక్తిపై పరిశోధనలు, సాధించిన పురోగతిని ప్రొఫెసర్ శాస్త్రి వివరించారు.తొలుత, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాస్ మూడు రోజుల సదస్సు లక్ష్యాలను వివరించారు. సదస్సు సమన్వయకర్త డాక్టర్ హేమరాజు పొల్లాయి స్వాగతోపన్యాసం చేయగా, సహ–సమన్వయకర్త డాక్టర్ మల్లేశ్వరి కరణం వందన సమర్పణ చేశారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ప్రముఖ వక్తలు పలువురు కీలకోపన్యాసాలు చేస్తుండగా, పలువురు ఔత్సాహిక పరిశోధనా స్కాలర్లు పరిశోధనా పత్రాలను సమర్పిస్తున్నారు.

### సాహితీరత్న చిక్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ద్వారా గోమాత సేవా రత్న అవార్డును అందుకున్న రిథేష్ జాగిర్దార్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గో సంరక్షణకోసం అహర్నిశలు పాటుపడుతున్న ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి రిథేష్ జాగిర్దార్కు సాహితీరత్న చిక్కా రామాదాసు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోమాత సేవా రత్న అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా రిథేష్ జాగిర్దార్ మాట్లాడుతూ గో సేవయే తన ధ్యేయంగా తనవంతు సేవలు అందిస్తున్నానని,గోశాలల ప్రతినిధులతోకల్సి పలు సేవా కార్యక్రమాలనుకూడా చేపడుతున్నట్లు,తనకు ప్రత్యేకంగా గోమాత సేవా రత్న అవార్డుతో సత్కరించినందుకు ప్రత్యేకంగా సాహితీరత్న చిక్కా రామదాసు మెమోరియల్ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అవార్డును రిథేష్ జాగిర్దార్ ప్రత్యేకంగా మాజీ స్పీకర్ మధుసూధనాచారి చేతులమీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు చిక్కా రవి కిరణ్,గౌరవ అధ్యక్షులు డా. చిక్కా దేవదాస్, బింగి నరేందర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'బీకే అపర్ణ'పాటల విభావరి!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : శ్రీమాతా సద్గురు మ్యూజిక్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో కార్తీకమాస సంగీత నృత్యవైభవం కార్యక్రమం జరిగింది.ఫౌండర్ ఆర్గనైజర్ సంగీత నృత్యగురువు బీకే అపర్ణ ఈ పాటల విభావరిని నిర్వహించారు. పి.భాస్కం రావు (ఉపాధ్యక్షులు) కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. 27మంది గాయకులు,18మంది గాయనీమణులు పాటలను మధురం గా ఆలపించారు. బాలలు చేసిన నృత్యాలు అలరించాయి. నాగమణి, రమాదేవి ,ప్రసన్న,నాగలక్ష్మి తదితరులు పాటలను ఆలపించారు. బి.ఉదయ్కు మార్,జైహిం ద్,బీకేసత్యం,విజయ్,చంద్రమోహన్ పాల్గొన్నారు. సినీగేయకవి సుద్దాల అశోక్తేజా,తెలంగాణ శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూద నాచారి,సినీనటుడు బలిరెడ్డి పృథ్వీరాజ్,మల్లెపూల వెంకటరమణలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ప్రసాద్, నరసరాజ్, ఆనంద్, వైకుంఠారావు , సునీత,పావని పాల్గొన్నారు. బీకే అపర్ణచేస్తున్న కళా,సామాజిక సేవలను వక్తలు ప్రశంసించారు

### గో హంతకుల చేతిలో గాయాలకు గురిఅయిన శ్యామ్సింగ్ను సత్కరించిన బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్రావు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గో సంరక్షణకోసం విశేషమైన కృషి చేస్తున్న వారిమీద గో హంతకులు కాల్పులకు పాల్పడుతున్నారని,అయినప్పటికి గో హంతకులను గుండె ధైర్యంతో ఏదుర్కోని గాయాలకు గురిఅయిన గో సంరక్షకులు శ్యామ్సింగ్ను,అతని కుటుంబీకులను బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్రావు ప్రత్యేకంగా వారిని బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయానికి పిలిపించి, వారిని ఘనంగా సత్కరించి, తగిన ధైర్యాన్ని నింపారు. అదేవిధంగా లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,తరుణ్ భాయ్ మెహతా ముఖేస్ జైన్ చౌహాన్, బి.జె.పి. రాష్ట్ర సహ కోశాధికారి విజయ్ సురానాలుకూడ వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మ్రాట్లాడుతూ గో సంరక్షణకోసం పాటుపడుతున్న వారికి గో హంతకులనుంచి తగిన రక్షణ కల్పించేందుకు తగిన చొరవ తీసుకుని, గోసంరక్షకులకు తగిన అండగా నిలవాలని బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్రావును కోరారు.

# 'చోడా' చిట్టికథలు..!!




ముషీరాబాద్,మేజర్న్యూస్ : రచయిత చోడా సాంబశివరావు బాలల కోసం రచించిన చిట్టికథలు(3వ సంపుటి)లో 35 నీతి కథలు ఉన్నాయి.విశ్వకర్మ భగవానుడి విశిష్టత, విశ్వబ్రాహ్మణులు చేతివృత్తుల వారి పరిచయాన్ని రచనలో అంతర్భాగంగా తెలపడం విశేషం!35కథలు ఉన్నాయి.తెలివి ,కృషితోనే విజయాలు సాధ్యమనే తొలి నీతి కథ 'ఇద్దరు మిత్రులు' గెలుపుకు షార్ట్ కట్ ఉండనే నీతి బావుంది. సైన్స్ చాలా శక్తివంతమైనదని 'మంత్రిగాడు'కథ చెబుతుంది. నిమ్మకాయ నుండి ఎర్రరంగు(రక్తం)ఎలా వచ్చిందో సైన్స్ ద్వారా నిరూపించడం బావుంది.అప్పులు తీసుకుని తిరిగి ఇవ్వడం ఇష్టంలేని ఓ ధనికుడి కథ 'గుణపాఠం'.బలహీనులను మోసం చేస్తే జరిగేది నష్టమేనని 'మోసానికి ఫలితం' కథ చెబుతుంది.బాలలకు ఆసక్తికరంగా, మనసుకు హత్తుకునేలా, చక్కదా వేగంగా చదువుకునేలా ఈ చిట్టికథలను బాలలకు అందించారు చోడాసాంబశివరావు(చైతన్యపురి , దిల్షుక్నగర్).బీహెచ్ఈఎల్ రిటైర్డ్ డీజీఎంగా ఉద్యోగవిరమణ చేసిన 'చోడా' బాలలకు కోసం రచనలు చేయడం విశేషం!

# యశోద ఆసుపత్రిలో ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్‌పై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డేను పురస్కరించుకుని బుధవారం సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ మాట్లాడుతూ బ్రెయిన్ స్ట్రోక్ అంటే మెదడుకు రక్త ప్రసరణకు అంతరాయం కలుగడం,ఇది మెదడు కణాలకు ఆక్సిజన్,పోషకాలు అందకుండాచేసి,కొన్ని నిమిషాల్లోనే మెదడు కణాలు చనిపోవడానికి దారితీస్తుందన్నారు. స్ట్రోక్ లక్షణాలను వెంటనే గుర్తించడం చాలా ముఖ్యమని,ఎందుకంటే తక్షణ వైద్య సహాయం ప్రాణాలను రక్షించగలదని, శాశ్వత వైకల్యాన్ని నివారించగలదన్నారు. తాజా గణాంకాల ప్రకారం భారతదేశంలో సంవత్సరానికి సుమారు 1.8 మిలియన్ల కొత్త బ్రెయిన్ స్ట్రోక్ కేసులు నమోదు అవుతున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. బ్రెయిన్ స్ట్రోక్ సాధారణ లక్షణాలు ఆకస్మిక బలహీనత,ముఖం,చేయి లేదా కళల్లో తిమ్మిరి,మాట్లాడటంలో లేదా అర్థం చేసుకోవడంలో ఇబ్బంది,తీవ్రమైన తలనొప్పి, చూపు మందగించడం,నడవంలో ఇబ్బంది ఏర్పడుతుందన్నారు. మహిళలతో పోలిస్తే పురుషుల్లోనే పక్షపాతం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని,అధిక రక్తపోటు,మధుమేహం,. దూమపానం,మద్యపానం ,ఊబకాయంవంటి ఆరోగ్య సమస్యలు పక్షపాతం ప్రమాదాన్ని పెంచుతాయన్నారు. వయస్సు పెరిగే కొద్ది,తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని,బ్రెయిన్ స్ట్రోక్‌పట్ల అందరిలో మరింత అవగాహన పెంచవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. యశోద హాస్పిటల్స్ గ్రూప్ డైరెక్టర్ డా. పవన్ గోరుకుంటి ప్రసంగిస్తూ బ్రెయిన్ స్ట్రోక్ ట్రీట్‌మెంట్‌కోసం అందుబాటులోకి తెచ్చిన అత్యాధునపీక చికిత్స విధానం మెకానికల్ థ్రోంబెక్టమీ అని పిలువబడే ఒక కొత్త చికిత్సా సాంకేతికత చాలా మంది రోగులను వైకల్యం,ప్రాణాపాయంనుంచి కాపాడుతుందన్నారు. రక్త సరఫరా నిలిచిపోయినప్పుడు స్ట్రోక్ సంభవిస్తుందని, దీంతో మెదడు కణాలకు తాత్కలిక ,శాశ్వత నష్టం వాటిల్లుతుందని,మెకానికల్ థ్రోంబెక్టమీ ప్రక్రియద్వారా రక్త నాణాలలో గడ్డలను క్లియర్ చేయడంలో ఈ వైద్య విధానం ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ చికిత్స బ్రెయిన్ స్ట్రోక్ ప్రారంభ లక్షణాల తర్వాత 24 గంటల వరకు చేయవచ్చన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీనియర్ న్యూరాలజిస్ట్ డా. ఆర్. ఎస్. కోమల్ కుమార్,డా. శివరామ్‌రావు, సీనియర్ న్యూరో సర్జన్లు డా. అయ్యాదురై,డా. కె.ఎస్. కిరణ్, సికింద్రాబాద్ ఆసుపత్రి యూనిట్ హెడ్ డా. విజయ్‌కుమార్,డాక్టర్లు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సినీ కార్మికుల ఆరోగ్య భద్రత కోసం ఈఎస్ఐ సదుపాయం అవసరం -పుట్టా రామకృష్ణ

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో విజ్ఞప్తి**



జూబ్లీహిల్స్,మేజర్ న్యూస్: తెలుగు సినీ పరిశ్రమలో 24 క్రాఫ్ట్‌లలో 25,000 మందికి పైగా సినీ కార్మికులు ప్రతిరోజూ రోజువారీ జీతాలపై కష్టపడి పనిచేస్తున్నారు. వీరికి స్థిరమైన ఉపాధి లేకపోవడంతో పాటు ఆరోగ్య భద్రతా సదుపాయాల లోపం తీవ్రంగా ఉంది. సినీ కార్మికుల ఆరోగ్య భద్రత కోసం ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని సామాజిక కార్యకర్త పుట్టా రామకృష్ణ ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. సినీ కార్మికులు కేవలం తెరమీద కనిపించే నటులే కాదు. లైటింగ్, కేమరా, మేకప్, కాస్ట్యూమ్, సెట్ డిజైన్, ఎడిటింగ్ వంటి విభాగాల్లో వేలమంది చెమటోడ్చి సినిమాలను నిలబెడుతున్నారు. వీరికి ప్రభుత్వం ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తే, వారికీ వారి కుటుంబాలకూ భద్రత లభిస్తుంది” అని పుట్టా రామకృష్ణ తెలిపారు. ప్రజలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు. తెలుగు సినీ పరిశ్రమలో 24 క్రాఫ్ట్‌లలో 25,000 మందికి పైగా సినీ కార్మికులు రోజువారీ జీతాలపై పనిచేస్తున్నారు. వారికి ఈఎస్ఐ సదుపాయం కల్పిస్తే, వారి ఆరోగ్య భద్రతకు ఎంతో మేలు జరుగుతుంది. సినీ కార్మికుల కోసం ఈ ముఖ్యమైన నిర్ణయం సీఎం తీసుకోవాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు.

# వరల్డ్ స్ట్రోక్ డే

**స్ట్రోక్ లక్షణాలను త్వరగా గుర్తించండి - వెంటనే స్పందించండి -ఒక జీవితాన్ని రక్షించండి**

**కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్‌లో అవగాహన సదస్సు**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, బేగంపేట్, ప్రతి ఒక్కరూ స్ట్రోక్ ప్రారంభ హెచ్చరిక సంకేతాలను గుర్తించి వెంటనే చర్య తీసుకోవాలని ప్రజలను కోరింది. స్ట్రోక్ ఒక వైద్య అత్యవసర పరిస్థితి ు ప్రతి నిమిషం విలువైనది. మెదడులోని ఒక భాగానికి రక్తప్రసరణ అడ్డంకి ఏర్పడినప్పుడు, మెదడు కణాలు కేవలం కొన్ని నిమిషాల్లో చనిపోతాయి. ఆ పరిస్థితుల్లో వెంటనే స్ట్రోక్ రెడీ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం వల్ల ప్రాణాలను రక్షించవచ్చు మరియు జీవితాంతం అంగవైకల్యం బారిన పడకుండా నివారించవచ్చు.స్ట్రోక్‌ను గుర్తించండి బి ఈ %-% ఎఫ్ ఏ ఎస్ టి పద్ధతిని అనుసరించండి బి%-% బ్యాలెన్స్ (సమతుల్యత): నడుస్తూ అకస్మాత్తుగా తల తిరగడం లేదా అస్థిరంగా అనిపించడం. ఈ - ఐ సైట్: ఒక్కసారిగా ఒక కంటిలో లేదాస్ట్రోక్ లక్షణాలను గుర్తుంచుకోవడానికి సులభమైన మార్గం ఎఫ్.ఏ.ఎస్.టి ఎఫ్ - ఫేస్: ముఖం ఒక వైపు వంగిపోవడం లేదా నోటి మూలం త్రిప్పబడడం.ఏ%-% ఆమ్(చేతి / కాలు): ఒక చేతి లేదా కాలు బలహీనంగా లేదా భారంగా అనిపించడం, పైకి ఎత్తలేకపోవడం. ఎస్ -స్పీచ్ (మాటలు): మాటలలో స్పష్టత లేకపోవడం లేదా మాట్లాడటానికి ఇబ్బంది పడడం.టి - టైం (సమయం): ఆలస్యం చేయకండి ు వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేయండి.రెండు కళ్లలో చూపు మందగించడం లేదా పోవడం.ఇతర లక్షణాల్లో తీవ్రమైన తలనొప్పి, గందరగోళం, అచేతనం, మూర్ఛలు, లేదా మాట అర్థం కాకపోవడం ఒక్కసారి ఉంటాయి ఉన్నాయి.ఈ లక్షణాలు ఏవైనా అకస్మాత్తుగా కనిపిస్తే, వెంటనే సమీపంలోని స్ట్రోక్-రెడీ హాస్పిటల్‌కి తీసుకెళ్లండి. ద గోల్డెన్ అవర్ ప్రాణాలను కాపాడుతుంది...స్ట్రోక్ సమయంలో ప్రతి నిమిషం 1%-%2 మిలియన్ మెదడు కణాలు చనిపోతాయి. స్ట్రోక్ ప్రారంభమైన మొదటి 60 నిమిషాలు, అంటే గోల్డెన్ అవర్, మెదడు పనితీరును కాపాడటంలో మరియు దీర్ఘకాలిక వైకల్యాన్ని నివారించటంలో అత్యంత ముఖ్యమైన సమయం అని డాక్టర్ సి. హెచ్. గోపాల్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్, పేర్కొన్నారు, “సమయానికి గుర్తించి తక్షణ చికిత్స ప్రారంభిస్తే లక్షల సంఖ్యలో మెదడు కణాలను రక్షించవచ్చు మరియు శాశ్వత వికలాంగతను నివారించవచ్చు అని డాక్టర్ వినోద్ కుమార్, కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్, అన్నారు, “క్లోట్-బస్టింగ్ మందులు లేదా మెకానికల్ థ్రాంబెక్టమీ వంటి చికిత్సలు సమయానికి ఇవ్వగలిగితే మెదడుకు రక్తప్రవాహాన్ని పునరుద్ధరించవచ్చు అని డాక్టర్ నివేదిత సాయి చంద్ర, కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ ఈ సందర్భంగా తెలిపారు. “24/7 సీటీ లేదా ఎంఆర్ఐ సౌకర్యాలు మరియు శిక్షణ పొందిన అత్యవసర బృందాలతో ఉన్న స్ట్రోక్-రెడీ ఆసుపత్రులు వెంటనే చికిత్స ప్రారంభించగలవు, ఇది రోగి త్వరగా కోలుకునే అవకాశాలను పెంచుతుంది. త్వరిత స్పందన మరియు వెంటనే ఆసుపత్రి చేరడం వలన పూర్తి కోలుకోలేకపోవడం మరియు జీవితాంతం ఆధారపడే పరిస్థితి బారిన పడకుండా కాపాడవచ్చు.

# శ్రీగిరి పద్మావతి గోదా సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహాసంప్రోక్షణ కార్యక్రమం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీనివాసనగర్ శ్రీగిరి పద్మావతి, గోదా సమేత ప్రసన్న వెంకన్నస్వామి ఆలయ ప్రాంగణంలో మహాసంప్రోక్షణ కార్యక్రమం ఐదవ రోజైన బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్టించనున్న మూలవిరాట్టులతో పాటు ఉత్సవ విగ్రహాలకు నిర్వహించిన కర్మాంగ స్నపన కార్యక్రమాలు కనుల పండువగా కొనసాగాయి. వేదపండితుల నేతృత్వంలో గర్భాలయాలను శుద్ధి చేసి ప్రాణప్రతిష్ట కోసం సిద్ధం చేశారు. కార్యసిద్ధి నిర్విఘ్నంగా కొనసాగాలని ఆలయ ప్రాంగణంలో ఋత్వికులు వేదపారాయణం చేశారు. ఈ నెల 30వ తేదీ గురువారం తత్త్వన్యాస, షోడశన్యాస, ప్రాణాదిదశవాయున్యాస, ప్రతిష్టాంగ శాంతి హోమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈ.ఓ. రాజేష్ కుమార్, పునర్నిర్మాణ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, తుమ్మన వేణుగోపాలరావులు తెలిపారు. భక్తులు, ప్రజలు పెద్దసంఖ్యలో హాజరై మహాసంప్రోక్షణ కార్యక్రమాలను విజయవంతం చేసి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో, ప్రభుత్వ నియమ, నిబంధనలకు, జీ.ఓ,లకు విరుద్ధంగా భవన నిర్మాణ అనుమతులు జారీ చేయబడును

**నియమ నిబంధనలు మాకు వర్తించవు అంటున్న టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు**






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా అవసరాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాల్లో , గ్రేటర్ హైదరాబాద్ మహా నగరాల్లో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ శాఖ పరిధిలోని..భవన నిర్మాణా లకు సంబంధించి పలు చట్టాలను తీసుకొచ్చింది ప్రభుత్వం. గృహ, వ్యాపార, వాణిజ్య , సముదాయ భవనాలకు సంబంధించి.. నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటే నియమ, నిబంధనల ప్రకారం భవన నిర్మాణ అనుమతులు జారీ చేయాలి. సంబంధిత కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, కానీ కొందరు ప్రభుత్వ అధికారులు ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతం తీసుకుంటూ, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అవినీతి అక్రమాల్లో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు మునిగి తేలుతున్నారు.. అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏ.సి.బి.కి పట్టు బడిన సంఘటనలు, మీడియాలో , పలు దిన పత్రికలలో వరుస కథనాలు తరచుగా మనం చూస్తేనే ఉన్నాం...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ జీ.ఓ.ఎం.ఎస్. నెంబర్ 131 తేదీ 31.08.2020 నాడు జీ.ఓ.ను.. తీసుకొచ్చింది. జీ.ఓ.నియమ, నిబంధనల ప్రకారం 31.08.2020 ఎల్.ఆర్.ఎస్.. కట్ ఆఫ్ డేట్ గా నిర్ధారించారు. ఎల్.ఆర్.ఎస్.కట్ ఆఫ్ డేట్ తర్వాత..ఎల్.ఆర్.ఎస్..ని పరిగణంలోకి తీసుకోకూడదు..కానీ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 102 లో ఎల్.ఆర్.ఎస్.కట్ ఆఫ్ డేట్ తర్వాత ఎల్.ఆర్.ఎస్. ప్రొసీడింగ్స్ ఇవ్వడం, భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం ఏ మాత్రం సాధ్యం అవ్వదు...కానీ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో ప్రభుత్వ జీ.ఓ.లు ,నియమ, నిబంధనలు ఇక్కడ వర్తించవు ఇది మా సామ్రాజ్యం , మేమే రాజు, మేమే, మంత్రులం అంటూ ఏదేచ్ఛగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నా కమిషనర్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు..ఈ అవినీతిలో సూత్ర దారులు, పాత్ర దారులు ఎవరు.. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన భవన నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని.. ఫిర్యాదు చేయడం జరిగింది... పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ అధికారులు( ఓ సినిమాలో సన్నివేశాన్ని చాలా చక్కగా వాడుకున్నారు. (కాకి నీ చూపించి కోకిల అన్నట్టుగా ) ఎల్.ఆర్.ఎస్.పేరును వాడుకొని భవన నిర్మాణ అనుమతులు జారీ చేశారు. ఈ అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటారో అవినీతి అధికారులను ప్రోత్సహిస్తారో మరో కథనంతో మీ ముందుకు...

# నటి సాంచి రాయ్ రూ.30 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. - బజాజ్ ఎలక్ట్రానిక్స్

**కూపన్ నెం- 250632064 రూ.30 లక్షల నగదు బహుమతిని గెలుచుకుంది**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : బజాజ్ ఎలక్ట్రానిక్స్ భారతదేశంలోనే అతిపెద్ద పండుగ ఆఫర్ 30 లక్షల నగదు బహుమతి బంపర్ డ్రాను నిర్వహించింది. బంపర్ డ్రా యొక్క అదృష్ట విజేతను నటి సాంచి రాయ్ ప్రకటించారుఈ పండుగ సీజన్‌లో బజాజ్ ఎలక్ట్రానిక్స్ రూ.1 కోటి నగదు బహుమతి మరియు 30 ఆల్టో %ఖ%10 కార్ల “భారతదేశంలో అతిపెద్ద పండుగ ఆఫర్”ను అందించింది.నటి సాంచి రాయ్ రూ.30 లక్షల నగదు బహుమతి విజేతకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ పండుగ సీజన్‌లో బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో షాపింగ్ చేస్తూనే ఉండాలని మరియు ఉత్తేజకరమైన బహుమతులను గెలుచుకోవాలని కస్టమర్లను కోరింది. బజాజ్ ఎలక్ట్రానిక్స్ సిఇఒ శ్రీ కరణ్ బజాజ్ మాట్లాడుతూ, “మా కస్టమర్ల నమ్మకం మరియు ప్రేమ కారణంగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఈ విజయాన్ని సాధించింది” అని ఆయన అన్నారు. “బజాజ్ ఎలక్ట్రానిక్స్‌లో మేము మా కస్టమర్లకు కృతజ్ఞతను తిరిగి ఇవ్వడానికి ప్రయత్నించే మార్గం బంపర్ డ్రాలు. కస్టమర్లతో మా సంబంధం మరింత ఎత్తుకు ఎదగాలని మేము కోరుకుంటున్నాము” అని అన్నారు. 30 లక్షల నగదు బహుమతి విజేతకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము”.

# యాదమ్మనగర్‌లో విద్యుత్ సదుపాయాలు మెరుగుపరచాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజక వర్గంలోని వెంకటాపురం డివిజన్ యాదమ్మ నగర్ లో విద్యుత్ సదుపాయా లను మెరుగుపరచాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్ పీడీసీ ఎల్) చైర్మన్ %ය% మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారుఖీ, ఐఏఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశా రు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ యాదమ్మనగర్ లో పేద, బడు గు, బలహీన వర్గాల కుటుంబాలు, షెడ్యూల్డ్ కులాల వారు నివసిస్తున్న ప్రాంతమని, ఇక్కడ మెరుగైన విద్యుత్ సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ ప్రాంతంలో విద్యు త్ బల్క్ మీటర్ల ఏర్పాటు, కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటు, నూతన ట్రాన్స్ఫార్మర్ల స్థాపన, సింగిల్ ఫేజ్ నుంచి త్రీ ఫేజ్ కన్వర్షన్, బంచ్ కేబుల్స్ ఏర్పాటు, అవసరమైన చోట విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్నా నాయ కులు మేకల రాముయాదవ్, జెఎసి వెంకన్న, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయమని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లిలో ఆగం పండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గోని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డితో కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం : డాక్టర్ శిరీష రెడ్డి

కూకట్ పల్లి మేజర్ న్యూస్,జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని కెపిహెచ్బి డివిజన్ బీజేపీ సీనియర్ మహిళ నాయకురాలు డాక్టర్ శిరీష రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష రెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు బిజెపి గెలిపిస్తారని అన్నారు. హైదరాబాదులో మజ్లిస్‌ను ఆపాలంటే బీజేపీని గెలిపించాలని ఆమె కోరారు. ప్రజల్లో బీజేపీని గెలిపించాలనే ఆలోచన ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదేవిధంగా కంపు వాసనలు, గతుకుల రోడ్లు ఏ పేదవాడిని కదిలించినా మమ్మల్ని పట్టించుకునే వారే లేరని ఆవేదన చెందుతున్నారని అన్నారు. జూబ్లీహిల్స్‌కు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేసిందేమీ లేదని ఆరోపించారు. 2028లో జరిగే సాధారణ ఎన్నికల్లో బీజేపీ గెలిచేందుకు జూబ్లీహిల్స్ నాంది కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్బీ డివిజన్ బీజేపీ కన్వీనర్ గురు ప్రసాద్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పార్క్ స్థలాన్ని రక్షించి బోర్డు ఏర్పాటు చేసిన హైడ్రా అధికారులు




నిజాంపేట్ మేజర్ న్యూస్ : పార్క్ స్థలాన్ని రక్షించి బోర్డు ఏర్పాటు చేయడంపై ఆకుల సతీష్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 93, నిజాంపేట్ బృందావన్ కాలనీ పార్క్ నందు 20 గుంటల స్థలం పార్కుగా పేర్కొంటూ 2020లో కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేయకపోవడం వల్ల కబ్జాదారులు రెండు నెలల కిందట ఆక్రమించుకోవడానికి ప్రయత్నించగా, కాలనీవాసులు అడ్డుకుని హైడ్రాధికారులకు ఫిర్యాదు చేసారన్నారు. వారి ఫిర్యాదు మేరకు పోలీస్ కేసు నమోదు చేసి, రెండు నెలల్లోనే పార్కు సంబంధించిన డిజి సర్వే పూర్తి చేసి పార్కు ప్రభుత్వ స్థలంగా గుర్తించారని అన్నారు. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉత్తర్వుల మేరకు సీఐ నరేష్ ఆధ్వర్యంలో పార్క్ స్థలానికి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ భూమిని బోర్డు పెట్టడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ స్లొగన్స్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయడానికి మున్సిపల్ కమిషనర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసి ప్రజా వినియోగంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, చంద్రశేఖర్, కామేశ్వర్ రావు, మురళీధర్ రావు, సతీష్, శరత్ కుమార్, సురేంద్ర వేర్న, ఎస్.కామేశ్వరరావు రావు శైలజ, కుసుమ, స్వాతి, కృష్ణ కుమార్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వీరంగం



అమీర్ పేట,మేజర్ న్యూస్:నగరంలోని బల్కంపేట ప్రాంతంలో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తాగిన మత్తులో వీరంగం సృష్టించడం స్థానికంగా కలకలం రేపింది.నేచర్ మైత్రి అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే ఇన్ఫోసిస్ ఉద్యోగి ఒకరు మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడంతో ఎస్ఆర్ నగర్ పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు,బాధితులు తెలిపిన వివరాల ప్రకారం అక్టోబర్ 26వ తేదీ రాత్రి ఇన్ఫోసిస్‌లో టెక్ సపోర్ట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్న శ్రీవరుణ్ బొమ్మినేని (ఫ్లాట్ నెం. 502 నివాసి) తన కారును అపార్ట్‌మెంట్ ఆవరణలో అతివేగంగా నడుపుతూ అక్కడ ఉన్నవారిని వీడియో తీయడం ప్రారంభించాడు.అభ్యంతరం వ్యక్తం చేసిన హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్ మాదల శ్రీలత (36) భర్తతో శ్రీవరుణ్ గొడవకు దిగాడు.ఈ ఘర్షణను ఆపేందుకు ప్రయత్నించిన శ్రీలతను,ఆమె అత్తను,కుమార్తెను లక్ష్యంగా చేసుకుని శ్రీవరుణ్ బొమ్మినేని అసభ్యకరమైన పదజాలంతో దూషించాడని,బెదిరించాడని శ్రీలత తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీలత,మరుసటి రోజు అక్టోబర్ 27న ఎస్.ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అనుమతులు లేకుండా భారీ నిర్మాణం

## పట్టించుకోని అధికారులు : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ బృందావన్ కాలనీ సర్వేనెంబర్ 90 నందు దాదాపు 500 గజాల ప్రభుత్వ స్థలంలో ఎలాంటి మున్సిపల్ రెవెన్యూ అనుమతులు లేకుండా అనుమతి కోసం అప్లై చేసామని, భారీ భవన నిర్మాణం జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములు భవన నిర్మాణాన్ని కూల్చివేసి స్వాధీనం చేసుకోకపోవడంపై బుధవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అధికారులతో మరొకసారి మాట్లాడగా సెంట్రింగ్ తొలగించడం జరిగిందని తెలిపారు. తక్షణమే మొత్తం కన్స్ట్రక్షన్ కూల్చివేసి ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని పార్క్ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ఆకుల సతీష్ పేర్కొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## నేడు సౌత్ వెస్ట్ జోన్-హైదరాబాద్ పోలీస్ అసోసియేషన్-దక్కన్ బ్లస్టర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్: నిరుద్యోగ నిర్మూలించేందుకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు గురువారం సౌత్ వెస్ట్ జోన్,హైదరాబాద్ పోలీస్ అసోసియేషన్,దక్కన్ బస్టర్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మెహిదీపట్నం రేతిబౌలి రింగ్ రోడ్డు పిల్లర్ నెం.63లోగల రూఫ్ గార్డెన్‌లో "జాబ్ మేళా"ను నిర్వహిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ తెలిపారు. ఈ జాబ్ మేళా గురువారం ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు కొన సాగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు టాలెంటెడ్/ఫ్రెషర్స్, ఎక్స్పిరియన్స్ స్త్రీ,పురుష అభ్యర్థులు పాల్గొనవచ్చని, ఐ.టి., సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్,ఫార్మసీ,ప్రైవేట్ సెక్టార్స్ కంపెనీల ప్రతినిధులు ప్రత్యేకంగా అభ్యర్థుల బయోడేటాలను పరిశీలించి, అభ్యర్థులకు విద్యా అర్హతలనుబట్టి తగిన ఉద్యోగానికి ఏంపిక చేయబడుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు విచ్చేసే అభ్యర్థులు ఏడ్యుకేషనల్,టెక్నికల్, స్కిల్ బేస్డ్ విద్యాఅర్హతలు పదవ తరగతి,ఐ.టి.ఐ.,డిప్లోమా,ఏదైనా గ్రాడ్యుయేషన్, బి.టెక్.,బి. ఫార్మ,ఎం.ఫార్మ విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈ జాబ్ మేళాలో కేవలం నగరవాసులే గాకుండా ఇతర జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువత పాల్గొనవచ్చని,నిరుద్యోగ యువత జాబ్ మేళాకు వచ్చేటప్పుడు మీ వ్యక్తిగత వివరాలు,విద్యార్హత డాక్యుమెంట్లు తీసుకు రావాలని, అభ్యర్థుల విద్యార్హతలనుబట్టి, సంబంధిత కంపెనీల ప్రతినిధులు, తగిన జాబ్‌కు ఏంపిక చేసి,స్పాట్‌లోనే జాబ్ సెలెక్టెడ్ ఆఫర్ లెటర్‌నుకూడా అందజేస్తారన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే గొప్ప ఉద్దేశ్యంతోనే ,నగర పోలీస్ కమీషనరేట్ తరపున,వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులను భాగస్వామ్యంచేసి, జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని, అర్హులైన నిరుద్యోగ యువత ఈ మంచి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశం పొందాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కోరారు. జాబ్ మేళాకు జాబ్‌కు తగిన విద్యా అర్హత కలిగిన నిరుద్యోగ యువత పాల్గొని జాబ్ మేళాను విజయవంతం చేయాలని,నిరుద్యోగ నిర్మూలనకోసం నగర పోలీస్ కమీషనరేట్ తమవంతు బాధ్యతగా నిరుద్యోగులకు అండగా నిలిచి,వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించేదిశగా ముందుకు సాగుతుందని,నిరుద్యోగ యువతకూడ నగర పోలీసుల తరపున ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో స్వచ్ఛంధంగా పాల్గొని,ఉపాధి అవకాశాలు పొంది,కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి.సజ్జనర్ నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు.

## నగర పోలీస్ కమిషనర్ ఆఫీషియల్ వాట్సాప్ ఛానల్‌ను ప్రారంభించిన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: నగర ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకుగాను హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఏకంగా నగర పోలీస్ కమీషనర్ ఆఫీషియల్ వాట్సాప్ ఛానల్‌ను ప్రారంభించారు. నగర ప్రజల భద్రత -పరిరక్షణకోసం నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ నూతనంగా వాట్సాప్ ఛానల్‌ను ప్రారంభించారు.

నగర పోలీస్ కమీషనర్‌కు ఏదైనా సమాచారాన్ని చేరవేయాలంటే, వాట్సాప్ 8712660001 అనే నెంబర్‌ను వాట్సాప్ ఛానల్ లింక్‌ను ఓపెన్‌చేసి,తమసమస్యలను షేర్ చేస్తే, అట్టి సమస్యను నగర పోలీస్ కమీషనర్ వెంటనే స్పందించి, నేరుగా తగిన చర్యలు తీసుకునేందుకు సంబంధిత కిందిస్థాయి పోలీసు అధికారులకు తగిన సందేశాన్ని చేరవేసేందుకు ఈ వాట్సాప్ ఛానల్‌ను ప్రారంభించారు. ఈ వాట్సాప్ ఛానల్‌వల్ల నగర ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు ఎంతో వీలుకలిగింది. ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారంచుట్టిన నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌కు ప్రత్యేకంగా నగరవాసులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

గతంలో తమ సమస్యలను తెలియజేసేందుకు పోలీస్ స్టేషన్‌కు,లేదా ఫోన్ కాల్ చేసి సమాచారాన్ని చేరవేసేవారని,ఇక ఆలాంటి వాటికి పనిలేకుండా, నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ వాట్సాప్ ఛానల్‌ను ప్రవేశపెట్టి,ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ విధానం ఎంతో ఉపయోగపడుతుందని నగరవాసులు పేర్కొంటున్నారు. డీప్ ఫేక్‌కు "సేఫ్ వర్డ్"తో చెక్ పెడుతున్నాం-నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్..... వేగంగా పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఏవరి ముఖం,ఏవరి గొంతు అయినా నకి లీగా సృష్టించగలుగుతున్న డీప్ ఫేక్ ఎంతో ప్రమాదకరంగా మారిందని,వీటినుంచి నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ కోరారు. సైబర్ నేరగాళ్లు తెలిసిన వ్యక్తిలా నటిస్తూ,మన ఫోటో,వీడియో, గొంతును వడి ఆపదలో ఉన్నమంటూ డబ్బులు పంపాలని అడుగుతుంటారని,వ్యక్తిగత సమాచారంను సేకరిస్తూ సైబర్ మోసగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని ఆయన చెప్పారు. ఈ డీప్ ఫేక్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకుగాను ప్రత్యేకంగా ఒక సేఫ్ వర్డ్ (సీక్రెట్ కోడ్)ను ఉపయోగించడం ఎంతో ఉత్తమమైన మార్గమని ఆయన పేర్కొన్నారు. ఏవరో గుర్తు తెలియని వ్యక్తి మీకు కాల్ చేసిన లేదా వీడియోలో మాట్లాడుతూ డబ్బులు అడిగితే వారిని సేఫ్ వర్డ్‌ను అడగాలని,తెలియని నెంబర్‌నుంచి డబ్బులు అడిగినా,లింక్ షేర్ చేసినా - వెంటనే నమ్మవద్దని, రూపం,స్వరంను నమ్మి నిండా మోసపోవద్దన్నారు. ఇలాంటి కాల్స్ వస్తే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెం. 1930కు ఫోన్ చేసి,తగిన సమాచారం వ్వాలని ఆయన కోరారు.

# ముంథా తుఫాన్‌తో స్థంభించిన జనజీవనం

- పొంగిపొర్లుతున్న సుద్ధపల్లి, అందుగుల, అన్నెబోయిన్‌పల్లి వాగులు - రాకపోకలు బంద్
- సుద్ధపల్లి వాగువద్ద రాకపోకలు నిలిపివేస్తూ బారికేడ్లు ఏర్పాటుచేసిన పోలీసులు
- అందుగుల వాగు నీటి ఉధృతికి ఇండ్లకు చేరుకోలేక ఇబ్బందుల్లో వాగు సమీపపొలాల రైతులు
- చంద్రాయన్‌పల్లి- వితాయిపల్లి మధ్య వాగులో తాడు సహాయంతో గ్రామస్థుల రాకపోకలు



సుద్ధపల్లి వాగు వద్ద నీటి ఉధృతితో రాకపోకలు నిలిపివేసిన పోలీసులు


అందుగుల వాగులో నీటి ఉధృతి మూలంగా ఇండ్లకు చేరుకోలేక రైతుల ఇక్కట్లు


తాడు సహాయంతో వాగు దాటుతున్న వితాయిపల్లి పాడిరైతులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): ముంథా తుఫాన్ కారణంగా మాడ్గుల మండలంలో జనజీవనం పూర్తిగా స్థంభించిపోయింది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ నుండి వరదనీటి ప్రవాహంతో మండల పరిధిలోని సుద్ధపల్లి, అందుగుల, అన్నెబోయిన్‌పల్లి, నర్సంపల్లి గ్రామాల వాగులతో పాటు మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి పరిధిలోని వితాయిపల్లి, కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని శెనిగెలగుట్టతాండల మధ్య వాగులు, వంపుల్లో భారీగా వరదనీరు ప్రవహిస్తున్నది. దీంతో నల్లగొండ జిల్లా వింజమూరుగేట్ నుండి మాడ్గుల మండలం సుద్ధపల్లి మీదుగా మండలంలోని ఆశిరెడ్డిపల్లి, ఆర్కపల్లి, బ్రాహ్మణపల్లి, మాడ్గుల, అదే విధంగా ఆశిరెడ్డిపల్లి నుండి పల్లెతాండ, జర్పులతాండ, పల్గుతాండ, అందుగుల తదితర గ్రామాలు, తాండాలకు రాకపోకలు నిలిచిపోగా సుద్ధపల్లి వాగు వద్ద ప్రధాన రహదారిపై రాకపోకలను నిలిపివేస్తూ పోలీసులు బారికేడ్లు ఏర్పాటుచేశారు. అదే విధంగా అందుగుల వాగులో భారీ వరదనీటి ఉధృతికి గ్రామం నుండి వాగు అవతలివైపున ఉన్న పొలాల రైతులు, కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా అందుగుల నుండి చారగొండ మండలం సిరుసనగండ్ల, నల్లగొండ జిల్లా ఇదంపల్లి, మాడ్గుల మండలం గిరికొత్తపల్లి, ఇర్విన్ తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అదేవిధంగా కొత్తబ్రాహ్మణపల్లి నుండి అన్నెబోయిన్‌పల్లి గ్రామానికి అటునుండి సాగర్ హైవేకు చేరుకునే వాహనదారులు, ప్రయాణీకులు అన్నెబోయిన్‌పల్లి వాగులో వరదనీటి మూలంగా మాడ్గుల, నర్సాయపల్లి, కొల్కులపల్లి, నల్లగొండ జిల్లా కుర్మేడ్ మీదుగా స్వగ్రామానికి చేరుకుంటున్నారు. అదే విధంగా నర్సంపల్లి వాగులో నీటి ఉధృతికి నర్సంపల్లి, కూభ్యతాండ, చౌటకుంటతాండ, చెట్లగుట్టతాండ, పల్గుతాండల నుండి గిరికొత్తపల్లి, ఇర్విన్‌కు రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

## వ్యాసరచన పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థినికి బహుమతి



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 29):వ్యాసరచన పోటీలలో తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని ద్వితీయ బహుమతి అందుకుంది.అవినీతి నిరోధకశాఖ,విజిలెన్స్ శాఖల వారోత్సవాల సందర్భంగా" అప్రమత్తత మనందరి ఉమ్మడి బాధ్యత" అనే అంశంపై శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.నేదునూరు మోడల్ కళాశాల సీఈసీ విద్యార్థిని ఝాన్సి ఉత్తమ ప్రతిభకనభర్చి జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది.బైపీసీ విద్యార్థిని నవ్యశ్రీకి ప్రత్యేక బహుమతి సాధించింది. ఇట్టి బహుమతులను జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు అందించారు. ఉత్తమ ప్రతిభ కనభర్చి విద్యార్థులను ప్రిన్సిపల్ విష్ణుప్రియ, ఉపాధ్యాయులు అభినందించారు.

## వంతెన నిర్మాణానికి నిధుల మంజూరిపై హర్షం



కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 29): కేశంపేట గ్రామ పరిధిలోని పాటిగడ్డ వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లంకాల సురేష్‌రెడ్డి బుధవారం హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామి మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు ఆయన పాటిగడ్డ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

### జేఏసీ ఆధ్వర్యంలో ఒంటి కాలిపై నిరసన



కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 29): విద్యాసంస్థల తరలింపును నిరసిస్తూ కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కొడంగల్‌కు మంజూరైన మెడికల్ కళాశాల, గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించొద్దంటూ బుధవారం అంబేడ్కర్ చౌరస్తాలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జేఏసీ నాయకులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. జేఏసీ కో కన్వీనర్ జీ.సురేశ్‌కుమార్, రమేశ్‌బాబు మాట్లాడుతూ మంజూరైన విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలన్నారు. ఇతర ప్రాంతాలకు తరలింపుతో ఈ ప్రాంతం మరింత వెనకబాటుకు గురవుతుందన్నారు. విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలన్నారు. అన్నీ రంగాల్లో వెనకబాటును ఎదుర్కొంటున్న కొడంగల్ ప్రాంతం విద్యాసంస్థల మంజూర్‌తో అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు ఇతర ప్రాంతాలకు తరలింపుతో నిరాశకు గురవుతున్నారన్నారు. విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేసేంత వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామన్నారు. నిరసనలో జేఏసీ నాయకులు రవినాయక్, భీమరాజు, మాసాని వెంకటయ్య, సూర్యనాయక్, శాంత్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.